RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 || సంచిక : 206 || ఆదిలాబాద్ || శుక్రవారం, డిసెంబర్ 05, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## అదనపు సిబ్బందిని తీసుకోండి



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది.నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టు ను ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.''బీఎల్‌వోలు పనిభారం, ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే.. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకోవచ్చు. వారి పని గంటలు తగ్గించేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవడాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఎస్ఐఆర్ విధుల నుంచి తమను మినహాయించాలని ఎవరైనా కోరితే.. అటువంటి కేసులను విడివిడిగా పరిశీలించి, వారి స్థానంలో మరొకరిని భర్తీ చేయొచ్చు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చు'' అని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

వాయు కాలుష్యంతో పిల్లలు చనిపోతున్నారు: సోనియా ఆందోళనపశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం 'ఎస్ఐఆర్' ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు 5.32 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు

. ఈ క్రమంలో బీఎల్‌వోలు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ సహా పలు విపక్ష పార్టీల నేతలు ఈసీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బూత్ స్థాయి అధికారులపై పని ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని, అందుకే అనారోగ్యం బారినపడుతున్నారని ఆరోపిస్తున్నారు.




# గ్యారంటీ ప్రజా పాలన

ప్రజల సమక్షంలోనే ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసే కొత్త ఒరవడి అమలు

ఉచిత బస్సు ప్రయాణం: రూ. 8402 కోట్లురూ.500కు గ్యాస్ సిలిండర్: రూ. 700 కోట్లు200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు: రూ.3438కోట్లురైతు భరోసా : రూ. 21426 కోట్లురైతులకు రూ.2 లక్షల రుణమాఫీ: రూ. 20616 కోట్లుఇందిరమ్మ ఇండ్లు: రూ. 3200 కోట్లుయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు: రూ.15600

**హైదరాబాద్ :**
.మార్పు దిశగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి గ్యారంటీ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన రోజు నుంచే రైతులు, మహిళలు, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలబడే గ్యారంటీలను అమలు చేయటంలో తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. ప్రజల సమక్షంలోనే ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసే కొత్త ఒరవడి అమలు చేశారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు రెండుసార్లు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించింది. ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో రెండుసార్లు గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించారు. సంక్షేమ పథకాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించింది. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ రాష్ట్రంలో కోటికిపైగా కుటుంబాలకు గ్యారంటీగా ఆర్థిక చేయూతను అందించాయి. ఫ్రీ బస్ పథకంతో మహిళల సాధికారతకు అడుగులు పడ్డాయి. గ్యాస్ సిలిండర్పై సబ్సిడీతో మహిళలకు బండ భారం తగ్గింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచడంతో పేదల ఆరోగ్యానికి మరింత భరోసా లభించింది. 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందించటంతో పేద కుటుంబాలు కరెంటు బిల్లుల భారం నుంచి ఉపశమనం పొందారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. గడిచిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజాపాలన కొనసా


## మహిళలతో 'ఆత్మాహుతి దాడులు

5000 మంది.. 40 నిమిషాల 'ఆత్మాహుతి' శిక్షణ: విస్తరిస్తున్న జైషే మహిళా బ్రిగేడ్

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఉగ్రవాద గ్రూప్

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఉగ్రవాద గ్రూప్

'జమాతుల్-ముమినాత్' పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు



**న్యూ ఢిల్లీ :**
పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఓ ఉగ్రవాద గ్రూప్ ను తయారుచేస్తున్న విషయం తెలిసిందే. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 'జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య ' జ మాతుల్- ముమినాత్' పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించినట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల ్లడించ డ ం గమనార్హం.ఉగ్రవాద సంస్థ పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానసిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.కాగా, పలు నివేదికల ప్రకారం.. జమాతుల్-ముమినాత్ కోసం నియామక డ్రైవ్ ఈ ఏడాది అక్టోబర్ 8న జైషే ప్రధాన కార్యాలయం మర్కజ్ ఉస్మాన్-ఓ-అలీలో ప్రారంభమైంది. ఈ డ్రైవ్‌లో భాగంగా పాక్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లి నుంచి మహిళలను ఉగ్రవాద సంస్థలోకి చేర్చుకున్నారు. ఈ సంస్థ రూ.500 ఫీజుతో 40 నిమిషాలు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ.. మహిళల్ని ఉగ్రవాదం వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఐఎస్ఐఎస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో ఫిదాయిన్ (ఆత్మాహుతి) దాడులు నిర్వహించడానికి ఈ మహిళలతో ఉగ్రవాద బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.

## 10న ఢిల్లీలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్ (డిసెంబర్ 03)...సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షను తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాల రక్షణ మరియు విద్యా రంగంలో సంక్షోభం నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి తగిన ఐక్య కార్యాచరణను రూపొందించుకోవటానికి ఈ నెల 10న న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ సమీపంలోని సూర్జిత్ భవన్ నందు జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి ఎన్ భార్తి, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగ విరమణకు 5 సంవత్సరాల పైబడిన సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ళలో టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగాలనుండి తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలకు ముప్పు ఏర్పడిందని, ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను తొలగిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యారంగంలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడుతుందని సిఎన్ భార్తి, చావ రవి ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడిచింది. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. పలువురు ఎంపిలు పార్లమెంటులో ప్రస్తావించినా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు

. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో పనిచేస్తున్న అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో టెట్సమస్యపై చర్చించి ఏకాభిప్రాయం ద్వారా తదుపరి కార్యాచరణను రూపొందించే దిశగా రౌండ్ టేబుల్ సమావేశం

నిర్వహిస్తున్నామని, అన్ని ఉపాధ్యాయ సంఘాల జాతీయ స్థాయి ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేసి, కార్యాచరణలో భాగస్వాములు కావాలని ఎస్టీఎఫ్ఐ నాయకులు కోరారు.



## రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం

**2300 మెగావాట్ల సోలార్, థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి**

2300 మెగావాట్ల సోలార్, థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం--- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ భేటీ హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఆయన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుని గురువారం కలిసి ఈ మేరకు ఒక లేఖను అందించి ఉమ్మడి విద్యుత్ ప్రాజెక్టులపై చర్చించారు

**హైదరాబాద్ :**
(డిసెంబర్ 04)...సింగరేణి సంస్థతో కలిసి రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 2,300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల (1500 మెగావాట్ల సోలార్, 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల) నిర్మాణానికి రాజస్థాన్ ప్రభుత్వ క్యాబినెట్ ఇటీవల ఆమోదం తెలిపిందని రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఆయన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుని గురువారం కలిసి ఈ మేరకు ఒక లేఖను అందించి ఉమ్మడి విద్యుత్ ప్రాజెక్టులపై చర్చించారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తో కలిసి తమ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పాదన కోసం ఒప్పందం కుదుర్చుకున్నారని, దీనికి తమ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు. రెండు రాష్ట్రాల విద్యుత్ అవసరాలకు ఈ కొత్త ప్రాజెక్టులు ఎంతో దోహదపడనున్నాయని కనుక వీటిని త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో తమ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదాన్ని వెంటనే మంజూరు చేసిందని పేర్కొన్నారు.సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా తొలిసారిగా ఇతర రాష్ట్రమైన రాజస్థాన్ ఒప్పందం కుదుర్చుకుందని ఈ తరహా లో ఇతర రాష్ట్రాలతో కూడా గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుపుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కాలూరామ్, ప్రమోద్ శర్మ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి, జీఎం (కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## క్వాంటం సిటీ గా హైదరాబాద్

దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"స్టార్టప్స్, ఇన్నోవేషన్స్ కోసం ప్రత్యేకంగా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్" --- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్ :**
(డిసెంబర్ 03)..."క్వాంటం సిటీ"గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. "క్వాంటం టెక్నాలజీ"లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"ని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని "ఐఐఐటీ హైదరాబాద్"లో "నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం & తెలంగాణ క్వాంటం స్ట్రాటజీ"ని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"లో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. క్వాంటం సెన్సింగ్, సెక్యూరిటీ, కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్ లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశం చేసే "డైరెక్షన్" అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా "సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్"కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసా నిచ్చేలా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. "ఇండస్ట్రీ డే" పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, మెంబర్ డా. వీకే సారస్వత్, దేబ్ జానీ ఘోష్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ లో 90 నిమిషాల కీరవాణి కచేరి

హైదరాబాద్ (డిసెంబర్ 03)...తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో అస్కార్ అవార్డు గ్రహిత, ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తన సంగీత కచేరితో అలరించనున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8న ప్రారంభమయ్యే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనే ప్రపంచ ప్రతినిధులకు భిన్న సాంస్కృతిక, కళారూపాలు అతిథులను అలరించనున్నాయి. ఈ సమ్మిట్ లో 90 నిమిషాల పాటు కీరవాణి ప్రత్యేక సంగీత కచేరి ఉంటుంది. ప్రముఖ వీణా విద్యాంసురాలు పి. జయలక్ష్మీ వీణా కార్యక్రమం, కళా కృష్ణ ఆధ్వర్యంలో పేరణి నాట్యం అతిథులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రముఖ ఇంద్రజాల

## హిల్ట్‌పై అఖిలపక్షాన్ని వేయాలి

విలువైన భూములను పారిశ్రామికవేత్తలకు దారాదత్తం చేయొద్దు



హైదరాబాద్ .రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు నగరంలోని 22 పారిశ్రామిక కేంద్రాల్లోని పరిశ్రమలన్నింటినీ నగరం బయటికి తరలించేందుకు జీవో నంబర్ 27ను విడుదల చేసిందని తెలిపారు. దీని కోసం 9300 ఎకరాల భూమిని అతి తక్కువ ధరలకే పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టడం వల్ల లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని ఆందోళనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కన్వర్షన్ పేరుతో రియల్ ఎస్టేట్‌కు కట్టబెడతారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రజల సౌకర్యాల కోసం, ఇంటి స్థలాలు, క్రీడా స్థలాలు, స్కూళ్ళు, హాస్టల్స్ కోసం కేటాయించవచ్చు. వేలాది ఎకరాలు, లక్షల కోట్లకు సంబంధించిన అంశంపై తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, శాసనసభలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలుష్యాన్ని సృష్టించే పరిశ్రమలను నగరం నుండి తరలించాలి తప్ప, మిగతా పరిశ్రమలనన్నింటిని ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నించారు. పరిశ్రమలు తరలిస్తే కార్మికుల పరిస్థితి, వారి భద్రతకు తీసుకుంటున్న చర్యలు ఏమిటని నిలదీశారు. వాళ్ళకు అక్కడ నివాసం, విద్యా, వైద్యం, ఉపాధి పరిస్థితులు ఏంటి? పరిశ్రమలను బయటికి తరలిస్తే, ఈ భూములను ఆ పారిశ్రామిక వేత్తలకే మార్కెట్ ధరకు కాకుండా, అతి తక్కువ ధరకే ఎందుకివ్వాలి? ప్రభుత్వం కేటాయించిన భూముల్లో మూతపడిన పరిశ్రమలు ఎన్ని? ఆ భూములు ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? నగరంలో విలువైన భూములను పారిశ్రామికవేత్తలకు దారాదత్తం చేయడమే. ఇదొక హిల్ట్ స్కామ్‌లా మారే పరిస్థితి కన్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ కూడా చేసిందని కాంగ్రెస్‌వారు అంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినా, అది బీజేపీ ప్రభుత్వం చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం చేసినా ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలి తప్ప, ప్రజల ప్రయోజనాల పేరుతో పారిశ్రామిక వేత్తలకో, రాజకీయ నాయకులకో అప్పగిస్తే అలాంటి పద్ధతులను తమ పార్టీ వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వెస్లీ డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై నిర్దిష్టమైన వివరాలు ప్రజలముందు ఉంచాలని కోరారు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విలువైన భూములను పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేసి, లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

### పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేం : హైకోర్టు

**హైదరాబాద్ :**
: తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది.

# వృదయం సంపాదకీయం

## యువతలో అంతర్మథనం ఏదీ?

తెలంగాణ రాష్ట్రంలో నేడు గ్రామాల్లో యువత చాలా బిజీ బిజీగా ఉంది. ఒకరు ఎన్నికల్లో పోటీ చేస్తే, మరొకరు పక్కన ఉండి గ్యాంగులు పెట్టి పోటీని కుదుపు చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో యువకులంతా ఎక్కడో ఒక్కో క్యాంపులో, ఏదో ఒక గ్రూప్‌లో, ఏదో ఒక పార్టీ లో మునిగిపోయారు. రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో నూతన ఒరవడిని సృష్టించాల్సిన యువతను మాత్రం రాజకీయ పార్టీలు తమ అనుచరుల ద్వారా కొత్త వైన్స్ టెండర్లు వేసి ఇంటి మధ్యలోనే సెటప్ చేస్తున్నాయి. ఇందు గలదు అందు లేదు అన్న సందేహం లేకుండా పాఠశాలలు, ఆలయాల ముందు ఎక్కడచూసినా వైన్‌షాప్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. అయినా ఎందుకీ దౌర్భాగ్యం? అని నిలదీయాల్సిన యువత మాత్రం మత్తులో ఊగుతూ స్వార్థపూరిత రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో కీలుబొమ్మలుగా మారుతున్నది. ఇది చాలా బాధాకరం. ఇటీవల మేడ్చల్ జిల్లాలోని ఒక కాలనీ మధ్యలో వైన్స్ ఏర్పాటు చేస్తే అక్కడి రిటైర్డ్ ఉద్యోగులు, తల్లిదండ్రులు మాత్రమే వైన్‌షాప్‌కు వ్యతిరేకంగా పోరాటం చేశారే తప్ప ఒక్క యువకుడు కూడా దీనిపై స్పందించలేదు. అంటే మన భవిష్యత్ ఆశాకిరణాల రూపురేఖలు చాలా దయనీయంగా మన కండ్లముందు మెదులాడు తున్నాయి. కాబట్టి మన యువత ఎటు వైపు వెళుతోందనేది ఒక్కసారి ఆలోచించాల్సిన సందర్భమిది. ఒకప్పటి సాయుధ పోరాట గడ్డ మనది. నిజాంను ఎదిరించి, వేలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నేల. ఒకప్పుడు ఇంటికొకరు పిడికిలి బిగించి భూమి కోసం, హక్కుల కోసం పోరాడిన ప్రాంతం. ఆ పోరాటం వల్లే నేడు మనకు భూమి వచ్చింది. కానీ, ఇప్పుడు పేదల భూములు కార్పొరేట్ కంపెనీలకు, ఫార్మా కంపెనీలకు, ఓఆర్ఆర్, ట్రిబుల్ఆర్ పేరుతో లాక్కుంటున్నా ప్రశ్నిస్తున్నామా? లేదా అనేది యువత ఒకసారి ఆలోచించాలి.యువతరం శిరమెత్తితే సాధించలేనిదంటూ ఏదీ లేదు.మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ నుంచే మొదలైంది.ఈ ఉద్యమం యావత్ దేశాన్ని కదిలించింది. పోరాడి సాధించుకున్న రాష్ట్రం ఏదైనా ఉన్నది అంటే అది మన తెలంగాణ మాత్రమే. ఓయు కేంద్రంగా,ఆర్ట్స్ కాలేజీ మెట్లపై విద్యార్థులు దేశంలో, రాష్ట్రంలో జరిగే అన్యాయాల మీద ప్రశ్నించేవారు, అనేక పోరాటాలు చేసేవారు.కానీ ఈ మధ్యకాలంలో ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని వీసీ సర్క్యులర్ కూడా జారీ చేశారు. అంటే ప్రశ్నించే గొంతులను నొక్కాలనే పాలకుల విధానం మనకు తేటతెల్లమవుతుంది.మన యువతలోనూ ప్రశ్నించేతత్వం రోజురోజుకూ తగ్గిపోతోంది.సాయుధ పోరాట గడ్డ అయిన మన ప్రాంతం ఇలాగే ఉంటే రేపటి మన తరం ఏమవుతుందో యువకులంతా అంతర్మథనం చేసుకోవాలి. ఒకప్పుడు గ్రామాల్లో, కాలేజీల్లో యూత్ గ్రూపులు జాతీయ నాయకుల పేర్లతో సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. సమస్యలపై ఉద్యమాలు చేసేవారు.కానీ, నేడు యూత్ నాయకుల ఫొటోల కోసం, పోటీ కోసం, బర్త్‌డే బ్యానర్ల కోసం మాత్రమే పరుగులు తీస్తున్నది. నాయకులు, సినిమా హీరోల పుట్టినరోజు కార్యక్రమాలను పండుగలా చేస్తున్నాయి. కానీ నిజంగా చూస్తే నేడు మన ఇంటి సమస్యలు,విద్య, నిరుద్యోగం పండుగలా కనిపిస్తున్నాయా? కాబట్టి ఈ సమయంలోనే యువత ప్రశ్నించాలి.మన విద్య కోసం,మన వైద్యం కోసం,మన ఉపాధి కోసం ఇప్పుడు యువత పోరాడకపోతే రేపు మన పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.కావున రేపటి తరాల కోసం,మన హక్కుల కోసం యువత మళ్లీ ప్రశ్నించాలి.మళ్లీ పోరాడాలి.మళ్లీ సంఘటితం కావాలి.ఇది మనందరి బాధ్యత.మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.

# సుస్థిరాభివృద్ధి సిద్ధాంతము - ఆచరణ

సుస్థిరాభివృద్ధి అనేది ఆధునిక ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశమైన భావన. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణకు సంబంధించినది మాత్రమే కాదు. ఆర్థిక, సామాజిక, పర్యావరణ రంగాలను సమతుల్యంగా కలిపి, ప్రస్తుత తరం అవసరాలను తీర్చుతూ భవిష్యత్ తరాలకు అవకాశాలను కాపాడుకోవడం. బ్రండ్‌లాండ్ కమిషన్ నివేదికలో మొదటిసారి స్పష్టంగా నిర్వచించబడిన ఈ భావన, ఇప్పుడు ఐక్యరాష్ట్ర సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్.డీ.జీ.ఎస్.) రూపంలో ప్రపంచవ్యాప్తంగా అమలవుతోంది. అయితే, ఈ భావన యొక్క లక్షణాలు మరియు వ్యూహాలను విశ్లేషించి, విమర్శనాత్మకంగా పరిశీలిస్తే, ఇది ఒక ఆదర్శవాద దృక్పథం మాత్రమే కాకుండా, వాస్తవిక సవాళ్లతో కూడిన సంక్లిష్ట ప్రక్రియగా తెలుస్తుంది. సుస్థిరాభివృద్ధి యొక్క ముఖ్య లక్షణాలు:మూడు ప్రధాన స్తంభాలపై ఆధారపడి ఉంటాయి. అవి ఆర్థిక, సామాజిక అలాగే పర్యావరణ సంబంధిత అంశాలు. ఆర్థిక స్తంభం సమర్థవంతమైన వనరుల వినియోగం, ఆవిష్కరణలు, స్థిరమైన వృద్ధిని నొక్కి చెబుతుంది. ఉదాహరణకు, ఆర్థిక వృద్ధి, పేదరిక నిర్మూలనను సమన్వయం చేయడం ద్వారా, దేశాలు దీర్ఘకాలిక సమృద్ధిని సాధించవచ్చు. సామాజిక స్తంభం సమానత్వం, విద్య, ఆరోగ్యంతోపాటు... మానవ హక్కులను ప్రోత్సహిస్తుంది. ఇది సమాజంలో అసమానతలను తగ్గించడానికి ఉద్దేశించబడింది. పర్యావరణ స్తంభం జీవవైవిధ్యం, వాతావరణ మార్పులు, వనరుల పునరుద్ధరణపై దృష్టిని సారిస్తుంది. ఈ మూడు స్తంభాలు పరస్పరం అనుసంధానితమై ఉండటం ఈ భావన యొక్క ప్రత్యేకత. అయితే, విశ్లేషణాత్మకంగా చూస్తే, ఈ లక్షణాలు ఆచరణలో సంఘర్షణలు సృష్టిస్తాయి. ఉదాహరణకు, ఆర్థిక వృద్ధి కోసం పారిశ్రామికీకరణ అవసరం అవుతుంది. అయితే పారిశ్రామీకరణ పర్యావరణానికి హాని కలిగిస్తుంది. అలాగే, సామాజిక సమానత్వం కోసం ప్రయత్నాలు ఆర్థిక ఖర్చులను పెంచుతాయి. ఇది సుస్థిరత యొక్క ఆదర్శవాద స్వభావాన్ని ప్రశ్నిస్తుంది –ఈ సుస్థిరాభివృ నిజంగా సాధ్యమా, లేదా కేవలం రాజకీయ రెటారిక్ మాత్రమేనా? ఇక వ్యూహాల విషయానికి వస్తే, సుస్థిరాభివృద్ధిని సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యూహాలు అమలవుతున్నాయి. ముందుగా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం. సౌర, పవన, జలవిద్యుత్ వంటివి,కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

యూరోపియన్ యూనియన్ యొక్క గ్రీన్ డీల్ వంటి కార్యక్రమాలు ఈ వ్యూహాన్ని ఉదాహరణగా చూపుతాయి. రెండవది, సర్క్యులర్ ఎకానమీ మోడల్, ఇక్కడ వ్యర్థాలను పునర్వినియోగం చేసి, వనరులను ఆదా చేస్తారు. ఇది సాంప్రదాయ లీనియర్ ఎకానమీ (తయారు–వినియోగం–విస్మరణ) నుండి మార్పును సూచిస్తుంది. మూడవది, సుస్థిర వ్యవసాయం. ఆర్గానిక్ ఫార్మింగ్, నీటిని సమర్థ వంతంగా వినియోగం, జీవవైవిధ్య పరిరక్షణ, ఆహార భద్రతను బలోపేతం చేయటం మొదలైన కార్యక్రమాలు ఉంటాయి.అదనంగా, విద్య,వికాస అవగాహన కార్యక్రమాలు, పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లు వంటివి సమాజాన్ని సుస్థిరత వైపు నడిపిస్తాయి. ఐక్యరాష్ట్ర సమితి యొక్క 17 (ఎస్.డీ.జీ.ఎస్) పేదరిక నిర్మూలన నుండి వాతావరణ పరిరక్షణ చర్య వరకు... ఈ వ్యూహాలకు మార్గదర్శకాలుగా ఉంటాయి. విశ్లేషణాత్మకంగా, ఈ వ్యూహాలు సమస్యలను పరిష్కరించడంలో సమర్థవంతమైనవి కావచ్చు. కానీ, అవి దేశాల మధ్య అసమానతలను పరిగణనలోకి తీసుకోవు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక వృద్ధి కోసం పర్యావరణాన్ని త్యాగం చేయవలసి వస్తుంది, ఇది సుస్థిరత యొక్క సార్వత్రికతను ప్రశ్నిస్తుంది. విమర్శనాత్మక దృక్పథంతో చూస్తే, సుస్థిరాభివృద్ధి లక్షణాలు,వాటి వ్యూహాలు అనేక లోపాలతో కూడి ఉన్నాయి. ముందుగా, (ఎస్.డీ.జీ.ఎస్.) లో అంతర్గత అసంగతతలు ఆర్థిక వృద్ధి (ఎస్.డీ.జీ.– 8) మరియు పర్యావరణ పరిరక్షణ (ఎస్.డీ.జీ.–13) మధ్య సంఘర్షణ అమలును కష్టతరం చేస్తున్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం, ఈ లక్ష్యాలు సామాజిక, ఆర్థిక, పర్యావరణ స్తంభాల మధ్య సమతుల్యతలు లోపిస్తాయి. ఇది ప్రపంచ దేశాలలో అసమాన ప్రగతిని కలిగిస్తుంది. ఉదాహరణకు, చైనా,ఇండియా వంటి దేశాలు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా సుస్థిరతను ప్రకటిస్తున్నప్పటికీ, వాస్తవంలో పర్యావరణ హాని,అలాగే రుణ ఉచ్చులు పెరుగుతున్నాయి. రెండవది, గ్రీన్‌వాషింగ్, కంపెనీలు తమ ఉత్పత్తులను సుస్థిరంగా చూపించి, వాస్తవంలో పర్యావరణాన్ని దోపిడీ చేయడం మొదలు పెట్టాయి. ఈ భావనను బలహీనపరుస్తుంది. కార్పొరేట్ లాబీయింగ్.. రాజకీయ ఇచ్ఛా శక్తి లోపం కారణంగా, వ్యూహాలు కేవలం కాగితం పైనే మిగిలిపోతాయి. మూడవది, డేటా సవాళ్లు కూడా సుస్థిరత పనితీరును కొలవడంలో ఖచ్చితత్వం లోపించటం జరుగుతుంది. ప్రత్యేకించి వాతావరణ మార్పులు, అలాగే అసమానతల విషయంలో. ఒక అధ్యయనం ప్రకారం, ఈ డేటా లోపాలు నిజమైన ప్రగతిని మూల్యాంకనం చేయటంలో ఇబ్బందులు కలగజేస్తాయి. అంతేకాకుండా, అభివృద్ధి చెందిన దేశాలు తమ బాధ్యతలను అభివృద్ధి చెందుతున్న దేశాలపై నెట్టడం ఒక రివాజుగా మారింది. సుస్థిరత అనేదో ఒక ఉత్తర–దక్షిణ వివాదంగా మారుతుంది. ఉదాహరణకు, పారిస్ ఒప్పందం ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలు అభివృద్ధి చెందిన దేశాలకు సులభమైనవి కావచ్చు. కానీ, భారత్ వంటి అభివృద్ధి చెందే దేశాలకు ఆర్థిక భారం అవుతుంది. ఈ విమర్శలు సుస్థిరాభివృద్ధిని ఒక ఆదర్శవాద భ్రమగా, చేరుకోలేని లక్ష్యాలుగా చూపుతాయి. ఇక్కడ వాస్తవిక రాజకీయ, ఆర్థిక శక్తులు ఆధిపత్యం చేస్తాయి. అయినప్పటికీ, సుస్థిరాభివృద్ధి లక్షణాలు, వ్యూహాలు పూర్తిగా విఫలమైనవిగా భావించలేము. విశ్లేషణాత్మకంగా పరిశీలించి చూస్తే, మల్టీ–మెట్రిక్ ఫ్రేమ్‌వర్క్‌లు, సిస్టమ్ డైనమిక్స్ వంటి పద్ధతులు ఈ సవాళ్లను పరిష్కరించడానికి సహాయపడతాయి. ఉదాహరణకు, ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ మోడల్స్ ద్వారా, దేశాలు తమ వ్యూహాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చవచ్చు. కానీ ఇది రాజకీయ ఇచ్ఛా శక్తి అలాగే అంతర్జాతీయ సహకారంపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్‌లో, సుస్థిరతను మరింత సమగ్రంగా చేయడానికి, డేటా ఆధారిత విశ్లేషణలు మరియు మల్టీ–క్రైటీరియా డెసిషన్ మేకింగ్ (ఎం.సీ.డీ.ఎమ్.) వంటి సాధనాలు అవసరం ఉంటుంది.

ఇది సుస్థిరాభివృద్ధిని కేవలం లక్ష్యాల సమూహం నుండి ఒక డైనమిక్ ప్రక్రియగా మారుస్తుంది. అయితే, ఇప్పటికీ, ఈ భావన యొక్క స్వరూపం, స్వభావాలను విమర్శనాత్మకంగా పరిశీలన చేయటం అవసరం. ఇది నిజమైన మార్పును తీసుకురావాలంటే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తి అసమానతలను సవాలు చేయాలి. చివరిగా, సుస్థిరాభివృద్ధి ఒక అవసరమైన దృక్పథం, కానీ దాని లక్షణాలు మరియు వ్యూహాలు వాస్తవిక ఆచరణలో విమర్శలతో మెరుగుపరచాలి. లేకుంటే, ఇది కేవలం ఒక భ్రమ మాత్రమే అవుతుంది.



రామ్ కిశోర్లం రామ్ కిశోర్

# నిత్యసాధకుడు చాట్ల శ్రీరాములు

ఆరున్నర దశాబ్దాల పాటు రంగస్థలమే జీవితంగా బతికిన వ్యక్తి. నాటక రంగంలో కొత్త పక్రియలు ప్రవేశపెట్టిన నిత్య సాధకుడు, శోధకుడు, బోధకుడు, దర్శకుడు. థియేటర్ నటుడిగా ప్రాచుర్యం పొందాడు. 150 రేడియో నాటికలలోనూ నటించారు. థియేటర్ ఆర్ట్స్ రంగానికి అంకితమైన ప్రసిద్ధ సాహిత్య మరియు సాంస్కృతిక సంస్థ రసరంజని స్థాపనలో కీలక పాత్ర పోషించారు.దేశ, విదేశాలలో అనేక నాటకాలను ప్రదర్శించాడు. ఆంధ్రప్రదేశ్ నుండి మానవ వనరుల విభాగం నుండి ఎమెరిటస్ ఫెలోషిప్ అందుకున్న మొదటి కళాకారుడు. ఆయనే చాట్ల శ్రీరాములు. ఆంధ్ర విశ్వ విద్యాలయ రంగస్థల కళల శాఖలో దర్శకుడిగా బాధ్యతలు చేపట్టారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలోనూ బోధించారు. హైదరాబాదు విశ్వ విద్యాలయం, తెలుగు విశ్వ విద్యాలయాల్లో గౌరవ అధ్యాపకులుగా పనిచేశారు. మధు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లో, అక్కినేని నట శిక్షణాలయంలో అతిథి అధ్యాపకులుగా బోధించారు నాగార్జున, వెంకటేశ్ లు ఆయన శిష్య బృందంలోని వారే కావడం విశేషం. చాట్ల శ్రీరాములు (డిసెంబరు 5, 1931 – డిసెంబర్ 18, 2015) తెలుగు నాటక రంగ నిపుణుడు, ప్రయోక్త, సినిమా నటుడు. శ్రీరాములు గడ్డి అచ్చయ్య, అచ్చమ్మ దంపతులకు 1931 డిసెంబరు 5 తేదీన బెజవాడలో జన్మించిన చాట్ల 12 సంవత్సరాల వయసులో విజయవాడలో దేశిరాజు రామారావు దర్శకత్వంలో ప్రదర్శించిన 'మేవాడు పతనం' అనే హిందీ నాటకంలో ఓ బాలుని పాత్ర ద్వారా రంగస్థల ప్రవేశం చేశారు. బి.కాం. చదువుతున్న రోజుల్లో నటుడు కావాలన్న కాంక్ష, నాటకం పట్ల ఉత్సాహాన్ని పెంచుకొన్నారు. చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు నిర్వహించే అభ్యుదయ నాటక ఉత్సవాల్లో ఎస్.ఆర్.ఆర్. కళాశాల పక్షాన 'మాస్టర్జీ' నాటకాన్ని ప్రదర్శించగా, శ్రీరాములు ఉత్తమ నటుడిగా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. 1956లో భారతీయ రైల్వే శాఖలో టిక్కెట్ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. పబ్లిక్ ఎడ్రసింగ్ సిస్టములో బొంబాయి ఆకాశవాణిలో శిక్షణ పొందారు. లండన్ లోని బ్రిటీష్‌డ్రామా లీగ్ లో 1970లో నాటక ప్రయోక్తగా, ఆచార్యునిగా శిక్షణ పొందారు.చాట్ల 1976లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి వైస్ ఛాన్సలర్ ఎం.ఆర్. అప్పారావు కోరికపై స్టేజీ డైరెక్టర్ ఉద్యోగంలోకి ప్రవేశించారు. నాటక రంగంలో ఎన్నో ప్రయోగాలకు అదే నాంది అయింది. మధు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌కు ప్రధానాచార్యుడుగా, వివిధ కళాసంస్థల్లో సభ్యుడు గా వ్యవహరించాడు.ఆయన నాటక రంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ నాటకం మరో మొహెంజోదారో. తెలుగు రాష్ట్రాలే కాదు దేశమంతటా సంచలనం సృష్టించిన నాటకం ఇది. రచయిత యన్.ఆర్.నంది. దీనికి చాట్ల దర్శకత్వంతో పాటు శాస్త్రవేత్త పాత్ర పోషించారు. ఇది కమలాదేవి ఛటోపాధ్యాయ పురస్కారానికి ఎంపికైంది. గొల్లపూడి మారుతీ రావు వ్రాసిన 'లావాలో ఎర్రగులాబీ' నాటకాన్ని చాట్ల దర్శకత్వం బంగారానికి తావి అబ్బడం లాంటిదని ఎందరో విమర్శకులు ప్రశంసించారు. చాట్ల ఆనాటి ప్రముఖ నటుడు కె. వెంకటేశ్వర రావుతో కలిసి 'కాళరాత్రి' అనే నాటకానికి దర్శకత్వం వహించారు. కొర్రపాటి గంగాధరరావు రచించిన 'విష కుంభాలు', 'డిటెక్టివ్', 'భవ బంధాలు', 'తెలుగు కోసం' మొదలైన నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించాడు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు నుండి రెండు సార్లు ఉత్తమ నటుడి అవార్డు పొందారు.1954 ప్రాంతంలో రస సమాఖ్య ప్రదర్శించిన 'దొంగవీరుడు', 'మాస్టర్జీ' మొదలైన నాటకాలకు పన్నెండు బహుమతులు అందుకున్నారు. గొల్లపూడి 'లావాలో ఎర్రగులాబీ', ఆత్రేయ 'మనసు వయసు', భమిడి పాటి రాధాకృష్ణ 'దైవశాసనం', 'సత్య కామేష్ఠి' నాటకాలు శ్రీరాములుకు బాగా పేరు తెచ్చాయి. న్యాయం కావాలి, స్వప్న, సుడి గుండాలు,సంగీత, విక్రం, అగ్నిపుత్రుడు, శిశర, అగ్నిప్రవేశం తదితర చిత్రాలలో చాట్ల నటించారు. చాట్లలోని దర్శకుడు నిరంతర అన్వేషిగా, ప్రతీ నాటకం నాటికలో వైవిధ్యం ఉండాలని ఆశించారు. ఆయన ప్రతిభ ఇంటనే కాదు రచ్చలోనూ గెలిచింది. ఇంగ్లాండు, అమెరికా, పోలాండ్ తదితర దేశాల్లో పర్యటించి, అక్కడ వాళ్లకు శిక్షణ ఇచ్చారు.అనేక విశ్వ విద్యాలయాలు తమ రంగస్థల శాఖకు అధిపతిగా నియమించాయి. ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు విశ్వ విద్యాలయం, ఆంధ్రా విశ్వ విద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి కళాశాలలో సుమారు 26 సంవత్సరాల పాటు నాటకరంగ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు.ఆధునిక తెలుగు నాటకరంగ చరిత్రలో కృత్తివెంటి నాగేశ్వరరావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, బళ్ళారి రాఘవ, అబ్బూరి రామకృష్ణారావు, డాక్టర్ గరికపాటి రాజారావు, ఎ.ఆర్. కృష్ణ, కె.వెంకటేశ్వరరావు వంటి హేమాహేమీల జాబితాలో చాట్ల శ్రీరాములు పేరు కూడా కలిసిందంటే ఆయన నటనలో, దర్శకత్వంలో చేసిన అజరామరమైన కృషి, మేదస్సు రంగస్థలానికి నిలువెత్తు దర్పణం. దర్శకత్వంలో ఆయన చాలా ప్రయోగాలు చేశారు.1970 లో లండన్లోని బ్రిటిష్ డ్రామా లీగ్ చేత ఆయనకు 'నిర్మాత మరియు ఉపాధ్యాయుడు' సర్టిఫికేట్ లభించింది. శ్రీరాములుకు 1982 లో కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ అవార్డు, రెండుసార్లు ఉత్తమ నటుడిగా ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డు లభించింది.

2003లో తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు ఎన్టీఆర్ పురస్కారం, నార్త్ అమెరికా తెలుగు సొసైటీ సత్కారం, రాష్ట్ర నాటక అకాడమీ నుంచి ఉత్తమ దర్శకుడి పురస్కారాలు ఆయనకు లభించిన గౌరవాల్లో కొన్ని మాత్రమే. 2009లో తెలుగు విశ్వ విద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది.


శ్రీరాములు సికింద్రాబాద్ రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2015, డిసెంబర్ 18 శుక్రవారం మృతి చెందారు.

## నేలను పరిరక్షించడం సామాజిక బాధ్యత



ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు మట్టిని రక్షించడానికి, దాని ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి మనకు గొప్ప అవకాశం. నేల మానవజాతి జీవనాధారంగా ఉంది. తినే ఆహారం, ధరించే దుస్తులు, నివసించే ఇళ్లు అన్నీ ఈ నేలపైనే ఆధారపడి ఉంటాయి. అందుకే, నేల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం అత్యవసరం.ప్రపంచ నేల దినోత్సవానికి సంబంధించిన ఆలోచన ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్ ద్వారా 2002లో మొదలైంది. థాయ్‌లాండ్ మహారాజు రామ IX జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. 2013లో ఐక్యరాజ్య సమితి దీన్ని అధికారికంగా గుర్తించింది.ప్రతి ఏడాది ప్రత్యేక థీమ్ ప్రకారం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2024 సంవత్సరానికిగాను థీమ్: "Soils where food begins". ఈ థీమ్ మన ఆహార ఉత్పత్తిలో నేల కీలక పాత్రను తెలియజేస్తుంది.పంచంలోని 95% ఆహారం నేల నుంచే ఉత్పత్తి అవుతుంది. పంటల పెరుగుదల, నాణ్యత అన్నీ మట్టిపై ఆధారపడి ఉంటాయి. మట్టి కార్బన్ ను గ్రహించి గ్లోబల్ వార్మింగ్ తగ్గించడంలో సహాయపడుతుంది.పర్యావరణ సమతుల్యతకు నేల కీలకమైన ఆవాసం. నేల ద్వారా వర్షపు నీరు భూగర్భ జలంగా నిల్వ అవుతుంది. నీటిని శుద్ధి చేయడంలో కూడా నేల పాత్ర ఉంటుంది.

లక్షలాది సూక్ష్మజీవులు, ఇతర జీవులు మట్టిలోనే నివసిస్తాయి. జీవాలు మట్టిని సారవంతంగా ఉంచుతాయి.నేల ఎదురు చూస్తున్న ప్రమాదాలలో ప్రధానంగా...పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన ఎరువులు, ప్లాస్టిక్ వాడకం వల్ల మట్టిలో కాలుష్యం పెరుగుతోంది.అడవులను నరికి వేయడం వల్ల నేల ఎర్రబడుతోంది, కోతకు గురవుతోంది.నిరంతరం అదే భూమిలో పంటలు పండించడం వలన నేల సారం కోల్పోతోంది.భూమి క్షీణించి పంటలు పండించలేని స్థితికి చేరడం ఎడారీకరణకు దారి తీస్తుంది.నేలను పరిరక్షించే ర్గాలలో ప్రధానంగా...రసాయన ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం ద్వారా నేల సారాన్ని పెంచడం, పంటల మిగులు భాగాలను మట్టిలో కలపడం. అడవులను పెంపొందించడం, పచ్చదనం ద్వారా నేల ద్రవ్యతను నియంత్రించడం. నీటిని ఆవసరానికి అనుగుణంగా మాత్రమే ఉపయోగించడం. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను నింపడం.ప్రపంచ వ్యాప్తంగా... వివిధ దేశాల్లో వివిధ కార్యక్షేత్రాలపై అవగాహన కార్యక్రమాలు, రైతులకు నూతన పద్ధతులపై శిక్షణ ఇవ్వడం. విద్యార్థులకు నేల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరుగుతాయి.మన భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే, మట్టిని రక్షించడం అత్యంత ముఖ్యం. "నేల కాపాడితేనే జీవితం కాపాడినట్లే" అనే నినాదం ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలి. అందుకే, మనందరం కలిసి నేలను పరిరక్షించేందుకు ముందడుగు వేయాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## అంతులేని ఆవేదనలకు పరిష్కారం ఎక్కడ?



చాలీచాలని సంపాదనతో, ఆర్థికంగా సతమతమవుతూ, బతుకుదెరువు బహు కష్టంగా మారిన నేపథ్యంలో మధ్య తరగతి జీవితాలు అల్లకల్లోల సాగరాన్ని తలపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులనుండి కాపాడి, ఒడ్డుకు చేర్చే శాశ్వత పరిష్కారాలను అన్వేషించడం అత్యవసరం. సమాజంలో పలు వైరుధ్యాలు తాండవిస్తున్నాయి. అహంకారమే తప్ప ఆలోచనా శక్తిలేని నూతన తరం రూపుదిద్దుకుంటున్నది. తరాల మధ్య అంతరం పెరిగింది. అంతరంగ మథనం లోపించింది. 'తాను మునిగిందే గంగ, తాను వలచిందే రంభ..' చందంగా మూర? భావజాలం, ఆధిక్యతా ధోరణి మానవ మస్తిష్కంలో తిష్ఠ వేసింది. స్వార్థం పరాకాష్ఠకు చేరింది. వంచనతో దర్జాగా బతికే వారు కొందరైతే, వ్యక్తిత్వంతో బతికలేక జీవచ్ఛవాల్లా జీవితాంతం మనోవేదనతో బతుకీడ్చేవారు మరికొందరు నేటి సమాజంలో అడుగడుగునా తారసపడతారు. తినడానికి తిండిలేక కొంతమంది విగతజీవులవుతుంటే, సకల సౌభాగ్యాలతో జీవిస్తూ, విలాసాల్లో తేలియాడుతూ ఏదో అసంతృప్తితో ఆత్మహత్యలకు పాల్పడేవారు మరికొందరు నేటి సమాజంలో మనకు అగుపిస్తున్నారు. యువశక్తి వ్యసనాలతో నిర్వీర్యమవుతున్నది. కలిమి కలత చెందుతున్నది. లేమి దిగులు చెందుతూ జీవనయానం సాగిస్తున్నది. ఒకవైపు మోదం, ఇంకోవైపు ఖేదం.. ఇదే సామాజిక వైపరీత్యం. అంబరాన్ని తాకే సంబరంతో ఆడంబరాలతో దిగంబరంగా మారుతున్న నూతన విన్యాసం ఒక వైపు... జానెడు పొట్ట నింపుకోలేక, కట్టుకోవడానికి సరైన గుడ్డలేక, ఉండడానికి సరైన గూడులేక అలమటించే అభాగ్యుల దీనగాథలు మరో వైపు మానవ జీవితం లోని అంతరాలను వెక్కిరిస్తున్నాయి. విందు వినోదాల ఉల్లాసాలు వికాసానికా? విలువల విధ్వంసానికా? ఇది ప్రగతికి బాటలు వేస్తున్నదా? బీటలు పెడుతున్నదా? ఒకవైపు మధ్య తరగతి జీవుల బతుకుల్లో హాలాహలం... అందరి గమ్యం ఒకటై వెక్కిరిస్తుంటే చోద్యం చూడడం తప్ప ఏమీ చేయలేక నిస్సహాయంగా విలపిస్తున్నాం. ఒకరిది అర్థవంతమైన ఆవేదన, మరొకరిది అర్థంలేని మనోవేదన. ఇరువురూ విషాద గేయానికి పల్లవులే. నిద్దురలేని రాత్రులలో ప్రపంచం వెక్కిరిస్తుంటే పలకలేని గేయానికి చరణాలే. స్వరం తప్పిన గీతికలే. బతుకు వేదంలో శృతిలేని నాదాలే. ఇద్దరిదీ ఒకటే గమ్యం.. అదే మరణం. విలాసాల మోజుకు బానిసలై కడకు 'మనీ' లేక మినీ జీవితం గడపలేమని బలవుతున్న బడాయి జీవుల బతుకు చిత్రం ఒకరిదైతే, అహరహం స్వేదం చిందించి, దక్కని ఫలితంతో తనువు చాలిస్తున్న దైన్య చరిత మరొకరిది. ఇదే ఇరువురి జీవితాలలో కానరాని సారూప్యం.. అడుగడుగునా వైరుధ్యం. ఆశించినది దక్కక ఒకరు. హృదయం బరువెక్కి బతకలేక తనువు చాలిస్తున్నది మరొకరు.అర్థవంతమైన జీవితాలకు ముగింపు మరణమా? అర్థంలేని వ్యర్థవాదుల మనుగడకు మార్గమా ? విలాసాల విహంగంలా తేలియాడుతూ, కోరికల గుర్రాన్నెక్కి ఊహల్లో భ్రమిస్తూ పరిభ్రమిస్తున్న యువత తన లక్ష్యం మరో వైపు బరువెక్కిన కరెన్సీని విలాసాలకు వెచ్చిస్తూ కాలయాపన చేస్తున్న యువతరం కోలాహలం. ఇది కలాని కందని కల్లోలం. సగటు జీవుల బతుకుల్లోని వేదనలు కాలగర్భంలో దాగున్న కనబడని సుడిగుండాల వంటివి. కష్టాల సుడిగుండాలు బలపడి మృత్యు విహంగాలై జీవిత నావను తీరం దాటే తరుణంలో ప్రళయ ప్రభంజనమై ముంచేస్తున్నాయి. జీవన యానానికి ముగింపునిస్తున్న సన్నివేశాలు హృద్యం.. మరికొంత మందికి చోద్యం. కొందరి కంట కన్నీరు! కొందరి ఇంట సిరుల పన్నీరు! సేద్యంలో విలాపం.. స్వేదానికి దగ్గని ఫలితం. కొందరి స్వేదం మరికొందరికి కరెన్సీగా మారి, కొంత మంది ధనిక యువత చేతిలో ఖరీదైన మద్యం సీసాలా పరివర్తన చెంది వెక్కిరిస్తే ఇది సమాజ వికాసమా? విలాపమా? ఒక చెంత 'మందు'తో తనువు చాలిస్తున్న కర్షకుడు! మరోచెంత మందుతో గాండ్రిస్తున్న భోగలాలసుడు! విందు విలాసాలే జీవిత పరమార్థంగా కొందరు బతికేస్తున్నారు. ఆర్థికంగా చితికిపోయి అతి దీనంగా మరికొందరు బతుకీడ్చుతున్నారు. విలాసాల వినువీధుల్లో ఊరేగి, ఆశించింది అందక తనువు చాలిస్తున్నారు ఇంకొందరు! బతకాలని ఉన్నా బతకనీయని బడబాగ్ని జ్వాలలు చుట్టుముడుతుంటే, గరళాన్ని మింగుతున్న సగటు జీవుల వెతలు వర్ణనాతీతం. దేశానికి 'ముద్ద' పెడుతూ, ముద్దలేక గతిస్తున్న కర్షకజన చరిత్ర ఆద్యంతం అత్యంత బాధాకరం. విలాసాల్లో మునిగి ప్రేమ అంచుల దాకా పయనించి పతనమవుతున్న యువతరానికి ఉరితాళ్ళే శరణ్య మవుతుంటే, కష్టాలను భరించలేని కర్షకునికీ ఆ ఉరితాళ్ళే ఆలంబన అవుతున్నాయి. మధ్య తరగతి జీవుల ఆర్థిక బాధలకు ఆత్మహత్యలే ఆఖరి అవకాశంగా మారుతున్నాయి. అందరి గమ్యం ఒకటై వెక్కిరిస్తుంటే చోద్యం చూడడం తప్ప ఏమీ చేయలేక నిస్సహాయంగా విలపిస్తున్నాం. ఒకరిది అర్థవంతమైన ఆవేదన, మరొకరిది అర్థంలేని మనోవేదన. ఇరువురూ విషాద గేయానికి పల్లవులే. నిద్దురలేని రాత్రులలో ప్రపంచం వెక్కిరిస్తుంటే పలకలేని గేయానికి చరణాలే. స్వరం తప్పిన గీతికలే. బతుకు వేదంలో శృతిలేని నాదాలే. ఇద్దరిదీ ఒకటే గమ్యం.. అదే మరణం. విలాసాల మోజుకు బానిసలై కడకు 'మనీ' లేక మినీ జీవితం గడపలేమని బలవుతున్న బడాయి జీవుల బతుకు చిత్రం ఒకరిదైతే, అహరహం స్వేదం చిందించి, దక్కని ఫలితంతో తనువు చాలిస్తున్న దైన్య చరిత మరొకరిది. ఇదే ఇరువురి జీవితాలలో కానరాని సారూప్యం.. అడుగడుగునా వైరుధ్యం. ఆశించినది దక్కక ఒకరు. హృదయం బరువెక్కి బతకలేక తనువు చాలిస్తున్నది మరొకరు.అర్థవంతమైన జీవితాలకు ముగింపు మరణమా? అర్థంలేని వ్యర్థవాదుల మనుగడకు మార్గమా ? విలాసాల విహంగంలా తేలియాడుతూ, కోరికల గుర్రాన్నెక్కి ఊహల్లో భ్రమిస్తూ పరిభ్రమిస్తున్న యువత తన లక్ష్యం మరచి, మత్తులో చిత్తవడం హాస్యాస్పదం. జల్సాలకు మరిగి, కోరింది దొరకలేదనే ఆవేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారు,

ఒక్క క్షణం ఇతరుల జీవితాల్లో ఎదురవుతున్న సమస్యలను తొంగిచూస్తే వారి సమస్యల ముందు తమ సమస్యలు అర్థంలేని చిందరవందర గీతలుగా అగుపించక మానవు. అర్థవంతమైన జీవితాలకు ముగింపు మరణం కారాదు. జీవన తీరానికి దారులు ఆత్మహత్యలు కావనే సందేశం నిజం కావాలంటే ప్రస్తుత పరిస్థితులు మారాలి.

# ప్రజాసేవలో మేటి రారెవరూ ఆయనకు సాటి

రాజకీయాలలో రాణించడం అంత సులువేమీ కాదు. ప్రజలను నిత్యం అంటిపెట్టుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా సేవకు అంకితం అయినా, ప్రజాప్రతినిధులపై అసంతృప్తి ఉండడం అత్యంత సహజం. అందునా ఒక ప్రజాప్రతినిధి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ ను కాకుండా, ఇతర నియోజక వర్గం నుండి గెలుపొందడం చాలా అరు దైన విషయమే. అలా మూడు నియోజక వర్గాల నుండి విజయం సాధించి రాష్ట్ర శాసనసభకు వెళ్ళిన అరుదైన నేతగా గుర్తింపు పొందారు

వరంగల్ జిల్లాకు చెందిన హయగ్రీవాచారి. అంతే కాదు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పని చేసిన ఘనతను దక్కించుకున్న గొప్ప ప్రజా ప్రతినిధి ఆయన. వాస్తవంగా హయగ్రీవాచారి వరంగల్ జిల్లా ధర్మసాగర్ వాసి. ఆయన స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జనరల్‌గా ఉన్నప్పుడు అక్కడ ఒకసారి గెలిచారు. అలాగే ధర్మసాగర్ నుండి రెండు సార్లు, హన్మకొండ నుంచి ఒక సారి గెలిచారు. హయగ్రీవాచారి 1916 నవంబర్ 25 న ధర్మసాగర్ గ్రామంలో జన్మించారు. తిరునగరి శ్రీనివాసా చార్యులు అండాళమ్మ ఆయన తల్లిదండ్రులు. మూడవ తరగతి వరకు ధర్మసాగర్ లోని వీధి బడిలో చదివారు. కాంతంరాజు, రావుల నరసింహరెడ్డి వద్ద పెద్దబాలశిక్ష చదివారు. ఆ తరువాత వారి కుటుంబం హన్మకొండ పట్టణంలో స్థిరపడింది. ఆ రోజుల్లో హైదరాబాద్ సంస్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఉన్నత పాఠశాల ఉండేది. ఉన్నత పాఠశాలల్లో చదివే రోజుల్లోనే హయగ్రీవాచారిపై జాతీయోద్యమ ప్రభావం తీవ్రంగా పడింది. 1932లో నిర్వహించిన కాకతీయ ఉత్సవాలు ఆనాటి యువకులను ఉత్సాహ పరిచాయి. ఎంతో మందిలో ఉత్తేజాన్ని నింపాయి. ఆ ఉత్సవాల నిర్వహణలో పర్సా రంగారావు, ఉదయ రాజుశిషగిరి రావు, ఆవంచ వెంకట్రావు, మాదిరాజు రామ కోటేశ్వర రావు, కాళోజీ రామేశ్వర రావులతో పాటు విద్యార్థి సేవాదళ బాధ్యునిగా హయగ్రీవాచారి పని చేశారు. 1935లో హయగ్రీవారి మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్‌లో ప్రవేశించారు. హైదరాబాద్ చేరి చదువు మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత ఆయన పూర్తి జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు. వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. నిజాం తాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు. వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా స్వామి రామానందతీర్థ నాయకత్వంలో పోరాటం సాగించిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరు. ఆయనే తిరునగరి హయ గ్రీవాచారి. హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడిగా, హిందీ ప్రతిష్టాన్ వ్యవస్థాపకులుగా హిందీ భాషకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పది. వరంగల్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులను



గెలిపించి దానికి హయగ్రీవాచారి ఎంతో శ్రమించారు. ఆయన కృషి ఫలితం గానే వరంగల్ మునిసిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. మేయిజాన ఓటింగ్ పద్ధతిపై ఎన్నికైన వరంగల్ పురపాలక సంఘ తొలి అధ్యక్షుడిగా హయగ్రీవాచారి ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యానంతరం ఆయన చేపట్టిన తొలిపదవిగా, వరంగల్ పురపాలక సంఘం తొలి అధ్యకుడిగా పని చేశారు. హయగ్రీవాచారి అవిభాజ్య వరంగల్ జిల్లా నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, నలుగురు సీఎంల మంత్రివర్గంలో సభ్యుడిగా పనిచేశారు. 1972 నుంచి ఆయన మంత్రిగా పనిచేశారు. పీవీ నర్సింహారావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, టంగుటూరు అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి మంత్రి వర్గాలలో ఆయన పనిచేశారు. ఆయన నిర్వహించిన పదవులను సమర్థవంతంగా చేశారనే పేరును సంపాదించు కున్నారు. పంచాయతీరాజ్, సాంకేతిక విద్య మొదలైన శాఖలను ఆయన నిర్వహించిన కాలంలో ఆయా శాఖలను సమర్థ వంతంగా నిర్వహించారని ఆయన పేరు తెచ్చుకున్నారు. 1962 శాసనసభ ఎన్నికలలో ధర్మసాగర్ నియోజకవర్గం నుండి, 1972 శాసనసభ ఎన్నికలలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి, 1978 శాసనసభ ఎన్నికలలో హనుమకొండ నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షుడిగా కూడా ఇతడు కొంతకాలం ఉన్నారు.1950–52లో వరంగల్ జిల్లా పారిశ్రామిక సలహా మండలి సభ్యులుగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు. సహకార ఉద్యమ వ్యాప్తి లోనూ, బలహీన వర్గాల పురోగతి లోనూ అయ్యగారి అసాధారణమైందని చెపుతుంటారు. హయగ్రీవా చారిని "అయ్యగారు" అని ముద్దుగా పిలుచుకున్నారు. ఆయన చేపట్టిన అనేక పదవుల ద్వారా అందివచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకున్నారు.వరంగల్ పురపాలక సంఘం ప్రథమ చైర్మన్‌గా, మంత్రిగా పని చేస్తూ వివిధ వర్గాల అభివృద్ధికి ఆకాంక్షిస్తూ పలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ప్రత్యేక పాత్ర పోషించారని ఆయన అభిమాన కాంగ్రెస్ నాయకులు హయగ్రీవాచారి చేసిన సేవల్ని ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ అంశాలపై మహాసభలు నిర్వహించడంలో ఆయన పాత్ర కృషి చెప్పుకోదగింది.వరంగల్ పట్టణానికి పోచంపాడు నీళ్లు తీసుకువచ్చి వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో మంచినీటి కొరత తీర్చటంలో హయగ్రీవాచారి ఎంతో కృషి చేశారని ఆయనకు పేరుంది. వరంగల్ జిల్లా బోర్డు వైస్ చైర్మనగా హయగ్రీవాచారి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకుంటారు.

# ఐరోపా కోరుకుంటే యుద్ధానికి మేం సిద్ధం



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఐరోపా దేశాలకు అతి తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. యూరప్ కనుక యుద్ధాన్ని ప్రారంభించాలని కోరుకుంటే.. మేం దానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. ఉక్రెయిన్ –రష్యా యుద్ధాన్ని ముగించడానికి.. అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ మాస్కోలో పుతిన్‌తో చర్చలు జరిపిన కీలక సమయంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ కామెంట్లు అంతర్జాతీయంగా కలకలం రేపాయి. రష్యాకు యూరప్‌తో యుద్ధం చేసే ఉద్దేశం లేదని పుతిన్ పునరుద్ఘాటించారు. అయితే తన హెచ్చరిక యుద్ధాన్ని నిరోధించడం కోసం మాత్రమే చేసినట్లు వివరించారు. ఉక్రెయిన్‌తో వివాదంపై ఒక అంగీకారం కుదరకుండా యూరోపియన్ నేతలు అడ్డు తగులుతున్నారని పుతిన్ ఆరోపించారు. వారికి శాంతి ఎజెండా లేదని, వారు యుద్ధానికే మద్దతు ఇస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. యూరోపియన్లు చర్చల ముసాయిదాల్లో ''రష్యాకు పూర్తిగా ఆమోదయోగ్యం కాని డిమాండ్లను'' చొప్పించి, పురోగతిని అడ్డుకుంటున్నారని.. అదే సమయంలో నిందను మాస్కోపై మోపాలని చూస్తున్నారని పుతిన్ ఆరోపించారు. రష్యా డ్రోన్ చొరబాట్లు, గగనతల ఉల్లంఘనలు, విధ్వంసక చర్యల నేపథ్యంలో మాస్కో లక్ష్యాలు ఉక్రెయిన్ దాటి ఉన్నాయని యూరోపియన్ ప్రభుత్వాలు చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ పరిపాలన ప్రతిపాదించిన ఉక్రెయిన్ శాంతి ప్రణాళికలో సవరణలకు సంబంధించిన చర్చల కోసం అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, సలహాదారు జేర్డ్ కుష్నర్ క్రెమ్లిన్‌కు వచ్చారు. ట్రంప్ ప్రారంభంలో ప్రతిపాదించిన 28 పాయింట్ల ప్రణాళిక, రష్యా ప్రయోజనాలను ప్రతిబింబిస్తున్నందుకు కైవ్, యూరోపియన్ రాజధానుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. అయితే అమెరికా దీన్ని వేగంగా సవరించింది. ముఖ్యంగా అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు ఫ్లోరిడాలో జరిపిన చర్చల తర్వాత ఆ 28 పాయింట్ల ప్రణాళికను 20 పాయింట్లకు తగ్గించారు. ఈ సవరించిన ప్రణాళికపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సానుకూలంగా స్పందించారు. మార్పుల అనంతరం ప్రణాళిక మెరుగ్గా ఉందని అన్నారు.

## భారత్ ముక్కలైతేనే మా దేశంలో శాంతి.. బంగ్లాదేశ్ మాజీ జనరల్




గతేడాది జూన్, ఆగస్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారి చివరకు ఆ దేశ ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవి నుంచి తప్పుకుని, భారత్‌కు పారిపోయిన వచ్చారు. అప్పటి నుంచి భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు క్రమేపీ బలహీనపడుతున్నాయి. ఈ క్రమంలో భారత్‌పై ఆ దేశ నేతలు తమ అక్కసు వెళ్లగక్కుతూ రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. తాజాగా, బంగ్లాదేశ్ మాజీ జనరల్ అబ్దుల్లాహిల్ అమాన్ ఆజ్మీ భారత్‌పై నోరుపారేసుకున్నారు. బంగ్లా శాంతికి భారత్‌తో ముడి పెట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత్ ముక్కలు అవ్వనంత వరకు మా దేశంలో పూర్తిస్థాయి శాంతి నెలకోదని కారు కూతలు కూశారు. బంగ్లా ఆర్మీ మాజీ జనరల్ అమాన్ ఆజ్మీ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్ నాయకులు గతాన్ని మరిచిపోయి.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కడంపై మండిపడుతున్నారు. బంగ్లా స్వాతంత్ర్యం కోసం చేసిన సహాయాన్ని మరిచి.. భారత్‌పై విషం చిమ్మం సిగ్గుచేటని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మొహమ్మద్ యూనస్ నాయకత్వంలోని మధ్యంతర ప్రభుత్వంతో సంబంధాల పునరుద్దరణకు భారత్ ప్రయత్నిస్తున్న వేళ బంగ్లాదేశ్ మాజీ సైన్యాధిపతి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో హిందువులు, పాక్‌ను వ్యతిరేకులపై నరమేధానికి పాల్పడిన యుద్ధ నేరాల్లో దోషిగా నిర్ధారణ అయిన జమాతే ఇస్లామీ మాజీ అధినేత గులామ్ అజామ్ కుమారుడే ఈ అబ్దుల్లాహిల్ అమాన్ అజ్మీ . అతడి కుటుంబ నేపథ్యం, వేర్పాటువాద రాజకీయాలతో దీర్ఘకాల అనుబంధం కారణంగా బంగ్లాదేశ్ ప్రజా వేదికలో ఆయనను వివాదాస్పద వ్యక్తిగా మార్చాయి. ఆన్‌లైన్ వేదికగా భారత్‌ను విమర్శిస్తూ, ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీసే రీతిలో ప్రాంతీయ పరిణామాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటారు.

# అమెరికా ఇమ్మిగ్రేషన్ గేట్లు మూసివేసిన ట్రంప్



అమెరికా ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం ఇమ్మిగ్రేషన్ విధానాల్లో భారీ మలుపు తిప్పింది. సిటిజన్‌షిప్ దరఖాస్తుల నుంచి గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్ వరకు, అన్ని రకాల ఇమ్మిగ్రేషన్ అప్లికేషన్ల స్వీకరణను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ చర్య దేశవ్యాప్తంగా విస్తృచ్చి, లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తును అనిశ్చితంగా మార్చింది. ట్రంప్ పరిపాలనలో ఇది మరోసారి దేశ భద్రతను పైచేయి చేసిన దృష్టాంతంగా నిలిచింది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమై, హ్యూమానిటేరియన్ సంస్థల నుంచి విమర్శలు ఎదుర్కొంది. ట్రంప్ ప్రభుత్వం ఈ ఆంక్షలను 19 నాన్–యూరోపియన దేశాలపై విధించడం ద్వారా గ్లోబల్ ఇమ్మిగ్రేషన్ డైనమిక్స్‌ను మార్చేసింది. అఫ్గానిస్థాన్, సోమాలియా వంటి దేశాలు ఈ జాబితాలో ముందుంజలో ఉన్నాయి, ఇవి ఇంతకుముందు కూడా ట్రావెల్ బ్యాన్‌లకు గురైనవి. ఈ దేశాల నుంచి వచ్చే వీసా అప్లికేషన్లు పూర్తిగా ఆపేసి, భవిష్యత్ ప్రవేశాలను కఠినంగా నియంత్రించారు. ఈ చర్యలు ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రభావం చూపుతూ, అమెరికాలో ఉండే డైవర్స్ కమ్యూనిటీలను కలవరపరిచాయి. అధికారులు ఈ ఆంక్షలను 'ప్రతిపక్ష దేశాలతో సంబంధాల ఆధారంగా' అమలు చేస్తామని స్పష్టం చేశారు. నేషనల్ సెక్యూరిటీ మరియు ప్రజల భద్రతను కాపాడటానికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నామని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవలి ఘటనలు, ముఖ్యంగా అఫ్గానిస్థాన్ నుంచి వచ్చిన పౌరుడు చేసిన %**% నేషనల్ గార్డ్‌పై దాడి, ఈ చర్యకు ప్రధాన కారణంగా చెప్పబడింది. ఈ దాడి దేశ రక్షణ సిస్టమ్‌లో గ్యాప్‌లను బహిర్గతం చేసి, ప్రభుత్వానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసింది. అధికారులు, ''భద్రతా ప్రమాదాలను నివారించడానికి ముందుగానే చర్యలు తీసుకోవడం మన బాధ్యత'' అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా అమెరికా తన సరిహద్దులను మరింత గట్టిగా మూసివేసుకున్నట్టుగా కనిపిస్తోంది. ఈ ఇమ్మిగ్రేషన్ ఫ్రీజ్ ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చలకు దారితీసింది, ముఖ్యంగా మానవ హక్కుల సంస్థలు దీన్ని విమర్శిస్తున్నాయి. లక్షలాది మంది రెఫ్యూజీలు, విద్యార్థులు, పనివారు తమ కలలు ఆపివేసుకోవలసి వచ్చింది. ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యలు తాత్కాలికమేనని చెప్పినప్పటికీ, దీని దీర్ఘకాలిక ప్రభావాలు ఆర్థిక వ్యవస్థపై ఉండవచ్చు. భవిష్యత్తులో ఈ పాలసీలు మరింత కఠినమవుతాయా అనేది ప్రశ్నార్థకమే, కానీ ఒకటి స్పష్టం – అమెరికా భద్రతను పైచేయి చేసుకుంటోంది.

## అధికారిక ఆహ్వానం అందనిదే తాను ఢిల్లీకి వెళ్లనని సిద్ధరామయ్య స్పష్టీకరణ



బెంగళూరు: కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీ.కే. శివకుమార్ ఢిల్లీ వెళితే వెళ్లనివ్వండి. ఎవరైనా అడ్డు చెప్పారా అని ఆయన అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై గత కొద్దికాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ చర్చకు ముగింపు పలకాలని భావించినప్పటికీ, చర్చ మాత్రం ఆగడం లేదు.ఈ నేపథ్యంలో డీ.కే. శివకుమార్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. అధికారిక ఆహ్వానం అందిన తర్వాత తాను దేశ రాజధానికి వెళతానని ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా డీ.కే. శివకుమార్ ఓ వివాహానికి హాజరు కావడంతో పాటు పార్టీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. డీ.కే. శివకుమార్ ఢిల్లీకి పయనమవ్వగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళూరుకు చేరుకున్నారు. అదే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కే.సీ. వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రితో కలిసి భోజనం చేశారు. అయితే, ఈ సందర్భంగా తాము రాజకీయాలపై చర్చించలేదని సిద్ధరామయ్య మీడియాకు తెలిపారు.డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై మీడియా ప్రశ్నించగా, ఆయన వెళితే వెళ్లనీయండని, తనను పిలిచినప్పుడు వెళతానని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. తనను ఆహ్వానించలేదు కాబట్టి వెళ్లలేదని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగే సమావేశానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నుంచి ఏమైనా ఆదేశాలు ఉంటే కే.సీ. వేణుగోపాల్ ద్వారా తెలియజేసేవారని ఆయన పేర్కొన్నారు.

## ఏడాదిలో సరికొత్త టోల్ వ్యవస్థ..కేంద్రమంత్రి గడ్కరీ ప్రకటన

న్యూఢిల్లీ: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుత టోల్ వసూలు వ్యవస్థ ఏడాదిలోపే కనుమరుగవుతుందని అన్నారు. ఇప్పటికే పది చోట్ల ప్రవేశపెట్టిన కొత్త టోల్ వ్యవస్థను త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నామని లోక్ సభలో ప్రకటించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కనెక్షన్ పోగ్రామ్ ను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ టోల్ చెల్లింపులకు ఒకే వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రూ.10లక్షల కోట్ల రూపాయల విలువైన 4,500 హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నట్టు నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఇదిలా ఉంటే కొత్త టోల్ వ్యవస్థ విధానంలో శాటిలైట్స్ సాయంతో టోల్ విధించనున్నారు. దీంతో టోల్ చెల్లించడానికి అసలు టోల్ గేట్ వద్ద ఆగే అవసరం ఉండదు. ఆటో మెటిక్ గా టోల్ రుసుము చెల్లిస్తూ వాహనాలు వెళ్లిపోవచ్చు. ఈ విధానం అమలులోకి వస్తే టోల్ బూత్‌లు కూడా ఎత్తేస్తారు.

## రెండు దేశాల మధ్య గొడవలు సృష్టిస్తున్న బెలూన్లు..

రష్యా మిత్రదేశమైన బెలారస్ నుంచి వస్తున్న వందలాది వాతావరణ బెలూన్ల కారణంగా నాటో సభ్య దేశమైన లిథువేనియా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ బెలూన్లు లిథువేనియా విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని రన్‌వేల పైకి వచ్చేలా ప్రయోగిస్తున్నారని.. ఇది తమ దేశంపై జరుగుతున్న ''నీచమైన హైబ్రిడ్ దాడి'' అని లిథువేనియా విదేశాంగ శాఖ ఉప మంత్రి తౌరిమస్ వాలీస్ తీవ్రంగా ఖండించారు. అత్యంత తీవ్రమైన సంఘటనగా భావిస్తున్న ఇటీవలి ఘటనలో.. శనివారం రాత్రి విల్నియస్ విమానాశ్రయంలో కార్యకలాపాలు 11 గంటలపాటు నిలిచిపోయాయి. బెలారస్‌లోని అడవుల నుంచి కనీసం 60 బెలూన్లు ప్రయోగించబడ్డాయని.. వాటిలో 40 బెలూన్లు వైమానిక భద్రతకు అత్యంత కీలకమైన ప్రాంతాలకు చేరుకున్నాయని లిథువేనియా అధికారులు తెలిపారు. ఈ బెలూన్లు నిర్దిష్ట సమయ వ్యవధిలో.. రన్‌వేలను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించబడుతున్నాయని విమానయాన అధికారులు పేర్కొన్నారు. మరోవైపు బెలారస్ ప్రభుత్వం లిథువేనియాపై ఎదురుదాడికి దిగింది. లిథువేనియా తమ గగనతలంలోకి డ్రోన్‌ను పంపి గూఢచర్యానికి, ఉగ్రవాద సామగ్రిని పంపడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఈ ఆరోపణలపై బెలారస్ విదేశాంగ మంత్రిత్వ శాఖ లిథువేనియా ఛార్జ్ డి అఫైర్స్ ఎరికస్ విల్కానెకాస్ కు సమన్లు జారీ చేసింది. తమ సార్వభౌమాధికారం, భద్రతను కాపాడుకోవడానికి అన్ని చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని బెలారస్ హెచ్చరించింది. అలాగే ఈ బెలూన్ల వ్యవహారంలో తమ ప్రమేయం నిరూపించబడితే క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అధ్యక్షుడు లుకషెంకో గతంలో అన్నారు.

## ప్రతిభలకు అడ్డంకి.. పాశ్చాత్య దేశాలు తమకు తావే!



న్యూఢిల్లీ: భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల వలస నిబంధనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా, యూరప్ వంటి పాశ్చాత్య దేశాలు తమ ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాల కోసం ప్రతిభావంతులను ఆకర్షిస్తున్నాయి. కానీ, ఈ నిబంధనలను మరింత కఠినతరం చేస్తే, వాటి సొంత అభివృద్ధికి గణనీయమైన దెబ్బ తగులుతుందని ఆయన హెచ్చరించారు. గ్లోబల్ టాలెంట్ ప్రవాహం ఆగిపోతే, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధి అంతా ప్రభావితమవుతాయి. జైశంకర్ మాటలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమై, వలస విధానాల పునర్విచారణకు దారితీస్తున్నాయి. వలస నిబంధనలు కట్టుదిట్టంగా ఉంటే, పాశ్చాత్య దేశాలు తమ సొంత ప్రయోజనాలను దెబ్బ తీసుకునే ప్రమాదంలో పడతాయని జైశంకర్ స్పష్టం చేశారు. ఉదాహరణకు, సిలికాన్ వ్యాలీలో భారతీయ, చైనీయ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రతిభలు లేకపోతే, టెక్నాలజీ రంగంలో మందగించి, పోటీశక్తి తగ్గుతుంది. యూరప్‌లో కూడా, హెల్త్‌కేర్, రీన్యూవబుల్ ఎనర్జీ వంటి రంగాలు వలసదారులపై ఆధారపడి ఉన్నాయి. ఈ నిబంధనలు మరింత గట్టిగా మారితే, ఆర్థిక నష్టాలు భారీగా పెరిగి, దీర్ఘకాలిక వృద్ధి మార్గాలు మూసిపోతాయి. ప్రతిభను ఉపయోగించుకోవడం పరస్పర ప్రయోజనానికి దోహదపడుతుందని జైశంకర్ ఒక్కసారిగా చెప్పారు. టాలెంట్ కలిగిన వారిని దేశాలు ఆకర్షిస్తే, ఆవిర్భావాలు, ఉద్యోగాలు సృష్టించబడతాయి. కానీ, వారిని రానివ్వకపోతే, నికరంగా నష్టపోయేది ఆ దేశాలే అని ఆయన హెచ్చరించారు. భారత్ వంటి దేశాల నుంచి వచ్చే ప్రొఫెషనల్స్, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారు. ఈ పరస్పరత్వాన్ని అర్థం చేసుకోవడమే సవాలు, లేకపోతే గ్లోబల్ అసమతుల్యత పెరుగుతుంది.

### దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

## 12 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్–దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాదారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# మునీర్ తీవ్రవాది.. భారత్‌తో యుద్ధాన్ని కోరుకుంటున్నాడు



పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ముగ్గురు సోదరిల్లో ఒకరైన అలీమా ఖాన్.. ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో యుద్ధానికి ఆసీం మునీర్ ఆత్రుతగా ఎదురుచూస్తుంటే. తన సోదరుడు ఇమ్రాన్ మాత్రం పొరుగు దేశంతో స్నేహపూర్వక సంబంధాలు పెంచుకోవాలని ప్రయత్నించాడని అన్నారు. మునీర్ ఓ ఇస్లామిక్ తీవ్రవాది అని, ముస్లిం సంప్రదాయవాది అని అలీమా దుయ్యబట్టారు. స్కై న్యూస్‌లో 'ది వరల్డ్ విత్ యల్దా హకీమ్' కార్యక్రమంలో ఇమ్రాన్ ఖాన్ సోదరి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది మే నెలలో భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు కారణం ఏంటి అన్న ప్రశ్నకు.. మునీర్ అని ఆమె సమాధానం ఇచ్చారు. ఉపాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ మత తీవ్రవాదానికి ప్రభావితమైన ఓ ఇస్లామిస్ట్.. ఇస్లామిక్ పరంపరవాది. ఇదే కారణం వల్ల పొరుగు దేశంతో యుద్ధం చేయాలన్న ఆత్రుత ఉంటుంది. అతడి ఇస్లామిక్ తీవ్రవాద భావాలు, సంప్రదాయవాదం ఇస్లాంను నమ్మని వారితో పోరాడాలని ప్రేరేపిస్తాయి'' అని అలీమా ఖాన్ ధ్వజమెత్తారు. ఇక తన సోదరుడు ఇమ్రాన్‌ను స్వచ్ఛమైన స్వేచ్ఛావాదిగా ఆమె అభివర్ణించారు. ఉ ఇమ్రాన్ ఖాన్ అధికారంలోకి వచ్చినప్పుడు చూస్తే భారత్, అలాగే బీజేపీతోనూ స్నేహంగా ఉండేందుకు ప్రయత్నించాడు.. కానీ, ఈ ఇస్లామిక్ తీవ్రవాది ఆసీం మునీర్ పదవిలో ఉంటే భారత్‌తో యుద్ధం తప్పదు... భారత్ మాత్రమే కాదు, దాని మిత్రదేశాలు కూడా దాని ప్రభావాలను అనుభవించాల్సి వస్తుంది'' అని ఆమె ఆరోపించారు. తన సోదరుడు ఇమ్రాన్ గొప్ప ఆస్తి అని, అతడ్ని జైలు నుంచి విడిపించడానికి పశ్చిమ దేశాలు మరింత ప్రయత్నించాలని అలీమా విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ వద్ద పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి తెగబడి 26 మంది అమాయకుల ప్రాణాలను తీశారు. దీనికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొచ్చుకెళ్లి జైషే మహమ్మద్, లష్కరే తొయిబా, హిజ్బుల్ ముజాయిద్దీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన 9 స్థావరాలపై విరుచుకుపడింది. దీంతో భారత్, పాకిస్థాన్ మధ్య సైనిక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఈ ఉద్రిక్తతలు ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంతో తగ్గుముఖం పట్టాయి.

## ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యం.. పుతిన్ భారత పర్యటనపై శశి థరూర్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఈ రోజు సాయంత్రం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటన పై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందిస్తూ.. ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యమని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..''భారతదేశానికి రష్యా, చైనా, అమెరికా వంటి దేశాలతో ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ నొక్కిచెప్పారు. ఒక సంబంధం యొక్క స్వభావాన్ని మరొక సంబంధం నిర్ణయించాల్సిన అవసరం లేదని చెప్పే ప్రతిపాదనను తాము అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి దేశంతో మంచి సంబంధం కలిగి ఉండాలని, నిబంధనలను వాస్తవానికి నిర్ణయించుకోవడానికి మనకు సార్వభౌమ స్వయంప్రతిపత్తి ఉండాలని ఆయన అన్నారు. ఈ స్ఫూర్తితోనే భారత్ రష్యా, అమెరికా, చైనాతో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నామని తాను నమ్ముతున్నానని థరూర్ తెలిపారు. వివిధ సమయాల్లో వేర్వేరు ప్రాధాన్యతలు ఉంటాయని, అయితే అధ్యక్షుడు పుతిన్ ఇక్కడ ఉన్నప్పుడు సంతకాలు చేయగల కొన్ని సాధ్యమైన ఒప్పందాలను రూపొందించడానికి నిపుణుల స్థాయిలో ఇప్పటికే చాలా చర్చలు జరిపినట్లు తాను భావిస్తున్నానని చెప్పారు. ఆ ఒప్పందాలు భారతదేశానికి చాలా విలువైనవి గా ఉంటాయని ఈ సందర్భంగా శశి థరూర్ మీడియాతో చెప్పుకొచ్చారు.

## ప్రతిపక్ష నాయకుడితో విదేశీ ప్రముఖుల భేటీని అడ్డుకుంటున్నారు



న్యూఢిల్లీ: ప్రతిపక్ష నాయకుడితో విదేశీ ప్రముఖుల భేటీని అడ్డుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ రోజు ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విదేశాల నుండి భారతదేశాన్ని సందర్శించే ప్రముఖులు ప్రతిపక్ష నాయకుడిని కలవడం అనేది ఒక సంప్రదాయంగా ఉండేది. కానీ ప్రస్తుతం ఆ సంప్రదాయాన్ని పాటించడం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ''కానీ ఈ రోజుల్లో, విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడు, ప్రతిపక్ష నాయకుడిని కలవవద్దని ప్రభుత్వం వారికి సూచిస్తోంది. ఇది వారి విధానం, వారు ఎల్లప్పుడూ ఇలానే చేస్తున్నారు'' అని రాహుల్ గాంధీ విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనపై రాహుల్ గాంధీ స్పందిస్తూ, ''మాకు అందరితోనూ సంబంధాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుడు భిన్నమైన దృక్పథాన్ని అందిస్తారు. మేము కూడా భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాము. ఇది కేవలం ప్రభుత్వం మాత్రమే చేసే పని కాదు. బయట నుంచి వచ్చే వ్యక్తులను ప్రతిపక్షం కలవడానికి ప్రభుత్వం ఇష్టపడదు.'' అని రాహుల్ గాంధీ అన్నారు. ''మోడీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నియమాన్ని పాటించడం లేదు. ఇది వారి అభద్రతా భావం'' అని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.



## ఊర్కొండపేట సర్పంచ్ బరిలో త్రిముఖ పోరు



**ఊర్కొండ న్యూస్ 4వుదయం ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామ పంచాయితీలో సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలిచారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ముగియడంతో ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు బరిలోముగ్గురు ఉన్నారు ఎండి రషీద్. మట్ట నికిత గౌడ్. ఎండి సాలేహా బేగం.

పలువురు అభ్యర్థులు వార్డ్ స్థానాలలో పోటీపడుతున్నారు. దీంతో సర్పంచ్ బరిలో త్రిముక పోరు జరిగే అవకాశం ఏర్పడింది. కాక ఊర్కొండ పేట పీఠం పై కూర్చునేది ఎవరు 11వ తేదీ వరకు వేచి చూడవలసిందే

## ఏకగ్రీవం గాఎన్నుకున్న బిజ్వారం గ్రామ ప్రజలు వై.శైలజా రెడ్డి

**గద్వాల, డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజారెడ్డి ని సర్పంచ్ గా బిజ్వారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకొని రికార్డ్ సృష్టించారు. ఇప్పటి వరకు సర్పంచ్ అభ్యర్థి వై.శైలజా రెడ్డి నుండి ఎలాంటి వేలంపాట లేకుండా, డబ్బుని, మందుని పంచనివ్వకుండా ఐక్యమత్యంతో వై.శైలజా రెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకొని ఆదర్శంగా బిజ్వారం గ్రామ ప్రజలు నిలిచారు. గ్రామ ప్రజల ఐకమత్యానికి మరెన్నో గ్రామాలకు ఆదర్శంగా ఉందన్నారు. ప్రజలు ఫిదా అవుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఇదంతా కూడా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి శైలజా రెడ్డి మంచితనానికి మానవత హృదయాన్ని గుర్తించి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. అదేవిధంగా బిజ్వారం



గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతారనే నమ్మకం ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ వై.శైలజా రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి వేలం పాట లేకుండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజ్వారం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. బిజ్వారం గ్రామ ప్రజలు మాపై పెంచుకున్న నమ్మకానికి వమ్ము చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలుగా కృషి చేస్తామని తెలిపారు.

## విద్యతో పాటు క్రీడలు అవసరం



**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్చెరు ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా రంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక వికాసం, శారీరక ధారుడ్యం లభిస్తుందని తెలిపారు. ర్యాంకుల మాయలో పడి క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని పాఠశాల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లి దండ్రులకు సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందించడంతో పాటు.. ఆధునిక వసతులతో స్టేడియాలు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, TRSMA రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎస్సె మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్త జయంతిలో పాల్గొన ఎమ్మెల్యే జిఎంఆర



**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** దత్త జయంతిని పురస్కరించుకొని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయం లో నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ డిసిపి రాజేష్ కు బిజెపి నేతల వినతి

**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తపై జరిగిన దాడి, బెదిరింపుల కారణంగా అతను మరణించిన ఘటనపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం షాద్ నగర్ బీజేపీ నాయకులు డీసీపీ రాజేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పీఎండిడికేవై అమలుకు కార్యాచరణ రూపొందించాలి

**గద్వాల డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి)** దేశవ్యాప్తంగా పిఎండిడికేవై (ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన)ను ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నీతి అయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్ర రైతు సంక్షేమ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన అమలు చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ పై గురువారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం పథకానికి ఎంపికైన ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ పథకం అమలుకు ఆయా జిల్లాల వారీగా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తమ శాఖల పూర్తి వివరాలను, యాక్షన్ ప్లాన్ ను పిఎండిడీకేవై వెబ్సైట్లో ఈనెల 6లోగా అప్లోడ్ చేయాలన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న ప్రధానమంత్రి కృషి సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, మత్స్య సంపద యోజన, మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పిఎండిడికేవై కు సమన్వయం చేసుకొని రైతులు, వ్యవసాయ సంబంధ శాఖలకు చెందిన ఇతర లబ్ధిదారులు ప్రయోజనం పొందేలా చూడాలన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా నోడల్ అధికారి పౌసుమి బసు మాట్లాడుతూ పీఎండిడికేవై అమలుకు ఇప్పటికే గద్వాలలో పర్యటించి




సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఆయా శాఖల పూర్తి సమాచారంతోపాటు యాక్షన్ ప్లాన్ ప్రకారం పథకాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. గద్వాల ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ పీఎండీడికేవై ద్వారా ఈ జిల్లాలోని రైతులు ప్రయోజనం పొందేలా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖతోపాటు అనుబంధ రంగాల లబ్ధిదారులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక గురించి తగు సూచనలు చేశామన్నారు. ఆయా శాఖల సమగ్ర వివరాలను సంబంధిత వెబ్సైట్లో లాగిన్ తీసుకొని డిసెంబర్ ఆరవ తేదీలోగా అప్లోడ్ చేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రూపకల్పన, పరంజాలపై అవగాహన





**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారాన్ని ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్ (రూపకల్పన), నిర్మాణ పనులలో ఎత్తులో ఉన్న ప్రదేశాలకు చేరడానికి, పనిముట్లు కార్మికులకు ఇవ్వడానికి ఉపయోగించే పరంజా (Scaffolding)ల గురించి గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు క్షేత్ర సందర్శనలో స్వీయ అనుభవాన్ని గడించారు. వాస్తవ సమయంలో ఫార్మ్ వర్క్, స్కాఫోల్డింగ్ లపై లోతైన అవగాహనను పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపస్విత భంజా మార్గదర్శనంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఈ క్షేత్ర స్థాయి సందర్శనను ఇటీవల నిర్వహించారఫార్మ్ వర్క్ పద్ధతులను స్వయంగా చూడటానికి, ఇందులో ఉన్న భాగాలను అధ్యయనం చేయడంతో పాటు వాస్తవ నిర్మాణ ప్రాజెక్టులలో ఉపయోగించే పద్ధతులను అన్వేషించడానికి ఈ క్షేత్ర సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. కలప, ప్లైవుడ్, లోహంతో సహా వివిధ రకాల ఫార్మ్ వర్కులను విద్యార్థులు పరిశీలించి, నిర్దిష్ట నిర్మాణ అవసరాల ఆధారంగా వాటిని ఎలా ఎంచుకుంటారో తెలుసుకున్నారు.నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు సిద్ధాంతం, అభ్యాసం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ క్రమం వంటి కీలకమైన అంశాలపై వారి అవగాహనను మెరుగుపరచుకున్నారు.ఈ ఆచరణాత్మక అనుభవం తరగతి గది అభ్యాసాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భవన నిర్మాణ పరిశ్రమకు అవసరమైన ఖచ్చితత్వం,

ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం పట్ల వారి అవగాహనను మరింత పెంచింది.Photo: గీతం రెసిడెన్షియల్ భవనాలలో గీతం B.Arch ఐదో సెమెస్టర్ విద్యార్థుల సందర్శనం

### ప్రజల్లోకి చేరువైన రాజ వంశీయ నేత డాక్టర్ సుహాసిని రెడ్డి

**గద్వాల ,డిసెంబర్ 4 (వు దయంప్రతినిధి)**: డాక్టర్ సుహాసిని రెడ్డి మరణ వార్త అత్యంత విచారకరం. గద్వాల ప్రజల మధ్య తనదైన ప్రస్థానం సాధించిన ఆమె 03 డిసెంబర్ 2025 స్వర్గస్థులయ్యారు. రాజ వంశీయురాలిగా గద్వాల ప్రజల్లో కలసి మెలసి ఉండటానికి సుహాసిని రెడ్డి కృషి చేశారు. ఒక సమయంలో తెలుగు దేశం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా విశేషమైన గుర్తింపు పొందారు. రెండు సార్లు పార్టీ పరిశీలనలో ముందువరసలో నిలిచినప్పటికీ, అదృష్టం మాత్రమే అనుకూలించలేదు.మృదుభాషి, సౌమ్యురాలిగా పేరుగాంచిన ఆమె సమకాలిక రాజకీయాలలోని జిమ్మిక్కులను, ఎత్తుకు పై ఎత్తులను పసిగట్టడంలో కాస్తా వెనుక బడిపోయారు.



ఫలితం తానెంతో ఆశించిన రాజకీయ జీవితాన్ని అందుకోలేక పోయారు.వైద్యురాలిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత పదవిలో సేవలందించి, పదవీవిరమణ పొందిన అనంతరం, ఆమె తెలుగు దేశం పార్టీలో చేరి ఆ పార్టీ మానవ వనరుల విభాగంలో అత్యంత కీలక బాధ్యతలను నిర్వర్తించారు. స్థానిక ప్రజల మధ్య "కిష్టా రెడ్డి బంగ్లా" అంటేనే తన పేరు గుర్తుకు వచ్చేలా చేసుకున్న సుహాసిని రెడ్డి చివరి క్రియలు రేపు 05 డిసెంబర్ 2025 మధ్యాహ్నం 2 గంటలకు మహాప్రస్థానం, జూబ్లీ హిల్స్‌లో నిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాత శిశు ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, డిసెంబర్-04(వుదయం ప్రతినిధి):** ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గైనకాలజిస్ట్ ఔట్ పేషెంట్ వద్ద సీటింగ్ సామర్థ్యం పెంచాలని, గర్భిణీ మహిళలు నిలబడాల్సిన అవసరం రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 1లక్ష రూ చెక్కు అందజేత

**ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యంకుక్కల దాడిలో గాయపడిన బాలుడికి1లక్ష రూ చెక్కు అందజేత**



**ధర్మపురి డిసెంబర్ 04 ( వుదయం విలేకరి)**:హయత్‌నగర్‌లో వీధికుక్కల దాడిలో తీవ్రగాయాలపాలైన బాలుడిని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ఆసుపత్రిలో ప్రత్యక్షం గా విచారించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్న మంత్రి, వెంటనే అవసరమైన చికిత్సకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురుకాకుండా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం తరఫున అత్యవసర సహాయంగా రూ.1 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పిన ఆయన, శాశ్వత నివాసంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న ట్లు ప్రకటించారు.బాలుడి పునరావాసం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. గాయాల తీవ్రతను పరిగణలోకి తీసుకొని,బాలుడికి హ్యాండీ క్యాప్ పెన్షన్, అలాగే చదువు కొనసాగిం చేందుకు బధిరుల పాఠశాల లో ప్రవేశం కల్పించనున్నట్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించిన మంత్రి అడ్లూరి, తల్లిదండ్రులను ధైర్యం చెబుతూ, మీ కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అవసరమైన అన్ని రకాల సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని భరోసా ఇచ్చారు.ఇక ఈ ఘటన పునరా వృతం కాకుండా హయత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో వీధికుక్కల నియంత్ర ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సి పల్ అధికారులకు మంత్రి ఆదేశించారు.

ప్రజల భద్రత మొదట ప్రాధాన్యత అని మంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి. గవర్నర్ కు డబ్లూజేఐ వినతి

**హైదరాబాద్, డిసెంబర్,04(వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది.యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్య), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లోగవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకుఅవకాశం కల్పించాలని కోరింది.ఆరోగ్య బీమా అమలులో అంతులేని



నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాలసమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

## కోర్టు స్థల వివాదం చుట్టూ రాజకీయ కుట్ర

వర్గ పోరుకు కోర్టు స్థల వివాదమే కారణం
అధ్యక్షుడి సస్పెన్షన్ చట్ట విరుద్ధం
బార్ అసోసియేషన్ కు నేనే అధ్యక్షుడిని లకిడి భాస్కర్




**పెద్దపల్లి,డిసెంబర్ 04:(వుదయం ప్రతినిధి )** :పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్‌ను తొలగిస్తూ కొందరు కార్యవర్గ సభ్యులు,ప్రధాన కార్యదర్శి కలిసి చేపట్టిన అవిశ్వాస తీర్మానం మరియు సస్పెన్షన్ ప్రక్రియపై తీవ్ర దుమారం చెలరేగింది.ఇది పూర్తిగా అక్రమం అని,అసోసియేషన్ బైలాకు విరుద్ధమని అధ్యక్షుడు లకిడి భాస్కర్ స్పష్టం చేశారు. జిల్లా కోర్టు స్థల కేటాయింపు వివాదాన్ని అడ్డుపెట్టుకుని కొందరు సీనియర్ సభ్యులు తనపై రాజకీయ కుట్ర పన్నుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు వద్ద సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య,కోశాధికారి గౌరిశెట్టి సత్యనారాయణ,లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవితో కలిసి మీడియాతో మాట్లాడుతూ జిల్లా కోర్టు భవనం కోసం కన్నాల వద్ద స్థలం కేటాయింపును గతంలో వ్యతిరేకించామని, పెద్దపల్లిలో స్థలం దొరకకపోవడంతోనే ప్రభుత్వం రాఘవపూర్ వద్ద 10 ఎకరాలు కేటాయించిందని,ఇది 114 మంది సభ్యుల సంతకాలతో 2023 లోనే ఆమోదించబడిందని వివరించారు.ఈ వివాదం కారణంగా కోర్టు భవనం కోసం మంజూరైన రూ.81 కోట్ల నిధులు వెనక్కిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తన వరుస విజయాలను జీర్ణించుకోలేని కొందరు,తాను బలహీన వర్గాల నుంచి వచ్చాననే ఏకైక కారణంతో అణగదొక్కాలని చూస్తున్నారని, తనపై అవిశ్వాసం బైలాలో లేదని,తాను మార్చి 31 వరకు అధ్యక్షుడినే అని తేల్చిచెప్పారు.ఈ అక్రమ చర్యకు పాల్పడిన వారిపై హైకోర్టులో లీగల్ చర్యలు తీసుకుంటానని,ఇప్పటికే బార్ కౌన్సిల్‌కు,జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేశానని ప్రకటించారు.అనంతరం సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య,గౌరిశెట్టి సత్యనారాయణ,పుట్ట రవి మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు.ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని,అడ్వకేట్ యాక్ట్‌కు వ్యతిరేకమని,అధ్యక్షుడిని సస్పెండ్ చేసే లేదా సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం కార్యవర్గానికి లేదని స్పష్టం చేశారు.కొత్త కోర్టు కాంప్లెక్స్ కోసం రాఘవపూర్‌ను ఎంచుకున్న నిర్ణయం హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకున్న మంచి నిర్ణయమని,ఈ తీర్మానంపై ప్రస్తుతానికి వ్యతిరేకిస్తున్న సభ్యులు కూడా గతంలో సంతకాలు చేశారని తెలిపారు.ఈ చర్యలన్నీ అధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్నారని,పెద్దపల్లి బార్ అసోసియేషన్ చరిత్రలో అధ్యక్షుడిని ఈ విధంగా తొలగించడం ఇదే తొలిసారి అని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన లకిడి భాస్కర్ అతని కాల పరిమితి వరకు కొనసాగుతారని,అప్పటివరకు తొలగించే హక్కు లేదని తేల్చి చెప్పారు.భవిష్యత్తులో ఇటువంటి చట్ట విరుద్ధ చర్యలు చేపడితే తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కొండ బత్తుల ఆంజనేయులు, ప్రసాద్ రావు,సొల్లురి మల్లేశం,డివిఎస్ మూర్తి,అమీర్ శెట్టి కృష్ణ,రాజు కార్తీక్,రాజేందర్,బండారి రమేష్,కుంభం సంతోష్, ప్రవీణ్ రావు,రఘువీర్,గడ్డి సదానందం, రాచూరి శ్రీకాంత్,వంశీకృష్ణ తదితరులు పాల్గొని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పట్ల పోలీస్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



సిద్దిపేట, డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న ఎస్సీ,ఎస్టీలపై దాడులను అరికట్టడం లో పోలీస్, రెవెన్యూ అధికారులు విఫలం చెందుతున్నారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆరోపించారు.దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో గురువారం నాడు గజ్వేల్ అంబేద్కర్ భవన్ లోఎస్సీ,ఎస్టీ అత్యాచార బాధితుల ,సాక్షుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని అన్నారు ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు .అత్యాచారాల కు గురైన బాధితులు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తే ఎస్ హెచ్ ఓ లు సరైన కేసులు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పోలీస్ కమిషనర్ జోక్యం చేసుకుంటే తప్ప నిందితులను అరెస్ట్ చేయడం లేదని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 81 మంది అత్యాచార బాధితులకు కోటి 50 లక్షల పెండింగ్ నష్ట పరిహారం చెల్లించాల్సి ఉందని వివరించారు బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా బాధితులకు చట్ట ప్రకారం పునరావసం కింద ఉద్యోగము పెన్షన్ ,పక్కా ఇల్లు ,భూ పంపిణీ చేయాలని కోరారు ఎస్సీ ఎస్టీల హక్కుల ఉల్లంఘన లపై ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉద్యమించాలని భారత రాజ్యాంగం ఆకాంక్షించిన స్వేచ్ఛ ,సమానత్వాన్ని సాధించాలన్నారు ఈ సమావేశంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్ మాదారం వడ్డేపల్లి అంబర్పేట పోచంపల్లి సింగాటం తదితర గ్రామాలు చెందిన అత్యాచార బాధితులతో పాటు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జాతీయ ప్రజా ఉద్యమాల వేదిక రాష్ట్ర నాయకులు జాన్ మైఖేల్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అపర్ణ,హేమలత దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్లయ్యడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, ముస్లిం హక్కుల సంఘం నాయకులు కాశీం,న్యాయవాది బత్తుల రాజు తదిరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని



పెద్దపల్లి, డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి) జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి-పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల చాలా తీవ్రంగా జరుగుతాయని, ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో బిఆర్ఎస్ మద్దతుగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్ధి నామినేషన్ దాఖలు



వేంసూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని భీమవరం బిఆర్ఎస్ పార్టీ మద్దతుగా కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి వంట్లా రమేష్ గురువారం వేంసూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పదిమంది వార్డు మెంబర్లతో సహా కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా 1 సెల్లు సత్యనారాయణ 2 గుదే వెంకటేశ్వరరావు 3 గరిగంటి హరికృష్ణ 4 వడ్లపూడి మమత 5 కౌశెట్టి భారతి 6 కొండపల్లి రాంబాబు 7 తోట కనకదుర్గ 8 వంట్లా రాంబాబు 9 సుదిమల్ల రవి 10 నడ్డి వాణి లు వార్డ్ మెంబర్లు గామాజీ సర్పంచ్ గరిగంటి మౌనిక రాంబాబు , వెనిగళ్ళ సత్యనారాయణ వంట్లా సుబ్బారావు కౌశెట్టి వేణు చేపూరి శ్రీనివాసరావు తిరుమల శెట్టి రామకృష్ణ సూది మల్ల సర్వేశ్ గరింగంటి సత్యనారాయణ రమణ వెంకటేశ్వరరావు తదితరులు ఆధ్వర్యంలో నామినేషన్ వేసినట్లు తెలిపారు.

# సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ నామినేషన్



సత్తుపల్లి డిసెంబర్ 4 (వుదయ ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని సిద్దారం గ్రామం లో టిడిపి, సిపిఎం, పార్టీ ల మద్దతు తో బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోటకూర మధు మరియు వార్డ్ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ ప్రభాకర్ సాధు ఉదయ్ లక్ష్మి జానికిరాం ఆధ్వర్యంలో సిద్దారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు .ఈ కార్యక్రమం లో మోరంపూడి రవి కంచెర్ల రమేష్, ములకలపాటి సత్యనారాయణరాంబాబు సాధు అశోక్ గోపి బాబీకిషోర్ అశోక్ మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను సందర్శించిన కలెక్టర్



సిద్దిపేట, 04 డిసెంబర్ (వుదయం ప్రతినిధి)సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నేషనల్ హైవే రోడ్ వెంబడి ముస్యాల గ్రామం వద్ద గల ఎస్ ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి వాహనాల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేసి రిజిస్టర్ వెహికిల్ వచ్చిన టైమ్ ను తప్పనిసరిగా రాయాలని విధులు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వెహికల్ చెకింగ్ వీడియోస్ ను వీడియో కెమెరా లో చెక్ చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం.. జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, డిసెంబర్ -04(వుదయం ప్రతినిధి) మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా ,విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాట విజయంతో పెద్ద ధన్వాడలో సంబరాలు



అలంపూర్ డిసెంబర్ 4(వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ రైతులు, మహిళలు, యువకులు 12 గ్రామాల రైతులు సాధించిన తొలి విజయాన్ని మహనీయులు అంబేద్కర్, జ్యోతిరావు పూలేకు పూల మాలలు వేసి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కంపెనీ ప్రతినిధులు పెద్ద ధన్వాడ నుండి వేరే రాష్ట్రంలో స్థాపించడం కోసం అప్లికేషన్ పెట్టుకున్న విషయం తెలుసుకున్న రైతులు అందరూ ప్రజా విజయం అని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించి ప్రజల ఐక్య పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు.మహనీయుల స్ఫూర్తితో కంపెనీ రద్దు అయ్యేదాక ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో గల పట్వారి గూడెం బాలరాజు గూడెం గ్రామపంచాయతీలో నందు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమావళి మరియు ఓటింగ్ సమయంలో పోలింగ్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగ రాజు మరియు దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ గాయకుడు ఘంటసాలబాల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు



నారాయణపేట డిసెంబర్ 04( వుదయం ప్రతినిధి)నేటి గాయకులకు ఆదర్శ నీయం ఘంటసాల అని తన గాన అమృత వాఖ్యలతో సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే విదంగా ఆలపించిన మహోన్నత గంధర్వ గాయకులని గాయకులు సంగ నర్సింహులు, బాలాజీ గౌడ్ కొనియాడారు.గురువారం బాల కేంద్రంలో ఘంటసాల 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు అంతకు ముందు అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఘంటసాలను స్మరిస్తూ గీతాలు ఆలపించి చిన్నారులకు పండ్లు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ జ్ఞానామృత పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం లోని పలు స్కూళ్ళు మరియు ఇంటర్ కాలేజీ లలో బాల్య వివాహాలు నిర్మూలించాలని పిల్లల చదువులు,సంరక్షణ మరియు వారి భవిష్యత్తు బాగుండాలని ,బాలల చట్టాలు ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు బాలల అక్రమ రవాణా వంటి విషయాలపై యాక్షన్ ఫర్ఇంటిగ్రేటెడ్ డేవలప్మెంట్ సంస్థ పిల్లలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రిన్సిపాల్ లు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యతండ గ్రామ సర్పంచ్ గా భానిష నాయక్



యపర్తి డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): మండలంలోని సూర్యతండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మునావత్ బానిస నాయక్,నీ గ్రామస్తులంతా కలిసి గ్రామ సర్పంచ్ గా మునావత్ భానిష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న మునావత్ నాయక్ గా సేవ కార్యక్రమాలు చేపడుతుండగా గ్రామస్తులంతా ఏకమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బానిస నాయక్ మాట్లాడుతూ తండాలో మంచినీటి సౌకర్యం రోడ్లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ మండలంలో ఆదర్శ తండాగా నిర్మాణం చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఓటర్ కి ప్రజలకి నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# పాఠశాలను సందర్శించిన ఏ,సి,ఎంఓ, కే,రమేష్



దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చీపురుగూడెం పాఠశాలలో గురువారం నాడు ఐటీడీ పాఠశాలలో ఏ ఫార్మసీ నుండి విచ్చేసిన ఏ సి ఎం ఓ కే .రమేష్ దమ్మ పేట మండల పరిధి లోగల చీపురుగూడెం పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాల నందు గల ఎస్ఎస్సి(10th) తరగతుల విద్యార్థుల తో ఇంటరాక్ట్ అవ్వటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతియొక్క విద్యార్థి 10th క్లాస్ పూర్తి చేసిన తర్వాత ఉన్నత చదువులు చదివి,ప్రతి యొక్క విద్యార్ధి ఉన్నత స్థాయి కి చేరుకొని మీ యొక్క తల్లిదండ్రులకు,మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులను కోరటం జరిగింది.పాఠశాల లో అమలు జరుగుతున్న ఉద్దీపకం కార్యక్రమం ను సమర్థవంతం గా అమలు జరిపి ఐటీడీఏ పిఓ భద్రాచలం గారి ఆకాంక్షలను నిర్వవేర్చవలసిందిగా ఉపాధ్యాయులను కోరటం జరిగింది.తరువాత పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది.ఉపాధ్యాయులు అందరూ సమన్మయం తో పని చేసి పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పాఠశాల సమీక్ష సమావేశం నందు ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ పెంటయ్య , హాస్టల్ వార్డెన్ వీరస్వామి ,సీనియర్ ఉపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు , ప్రభాకర్ , చీపురు గూడెం స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ల పర్యవేక్షణ అధికారి(స్కిప్) . నాగ రాజు పాల్గొనటం జరిగింది.Endప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి ఎస్సె సాయి కిషోర్ రెడ్డి దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో గల పట్వారి గూడెం బాలరాజు గూడెం గ్రామపంచాయతీలో నందు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమావళి మరియు ఓటింగ్ సమయంలో పోలింగ్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా , ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దమ్మపేట ఎస్సె సాయి కిషోర్ రెడ్డి తెలియజేశారు . ఇట్టి కార్యక్రమంలో అశ్వరావుపేట సీఐ నాగరాజు మరియు దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి–


## ఢిల్లీ నుంచి ఎంపిక చేసిన జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





నారాయణపేట టౌన్ డిసెంబర్ 04( వుదయం ప్రతినిధి) పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపిక చేయబడిన జిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యీకరణ, పంటల తీవ్రత పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ, విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక, స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేసే అంశాలకు సంబంధించి ఆయా జిల్లాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేస్ చతుర్వేది ఆదేశించారు. దేశంలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద 100 జిల్లాలు ఎంపిక కాగా ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం ఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీలో ఆయన మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఆయా జిల్లాలలో నిర్దేశించిన సూచికల ప్రకారం అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి ఈ నెల 6 వ తేదీ వరకు పంపించాలని సూచించారు. ఈ వీసీలో నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పంటల మార్పిడి కింద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ప్రతిపాదనలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొక్కజొన్న పంటల సాగుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, వీటితో పాటు మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షల తో ఎక్వా పార్క్ ఏర్పాటు కు ప్రణాళిక ను తయారు చేసినట్లు వివరించారు. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధి కి కూడా తగిన ప్రణాళిక ను సిద్ధం చేసి పథకంలో పేర్కొన్న మార్గదర్శకాలను పాటిస్తూ ఆయా సూచికల ప్రకారం సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు ఏ జీ ఎం షణ్ముఖ చారి, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసవాల పై వైద్య సిబ్బంది కి సూచనలు చేసిన డిఎంహెచ్ఓ



వరంగల్, డిసెంబరు 04 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రసవాల పై వైద్య సిబ్బంది కి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సూచనలు చేశారు. గురువారం రోజున అయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెక్కొండ, చెన్నారావు పేట లలో పర్యటించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ పైన పరిశీలన తగిన సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీల నమోదు వారికి అందిస్తున్న సేవలు ప్రభుత్వ ప్రైవేటు దవఖానాలలో జరుగుతున్న ప్రసవాల గురించి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవము జరిగేటట్లు వారికి వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించవలసిన అవసరము ఉన్నదని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారము ఇప్పిచ్చి 100% పూర్తి చేయాలని కోరారు సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించి సిబ్బంది తగిన పరీక్షలు చికిత్సలు అందించి అట్టి వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని తెలిపినారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరు కూడా తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరినారు ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించినారు.

# ప్రజా నోట హసీనాభానో అక్బర్ ఖాన్ మాట.!



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వృదయం జిల్లా ప్రతినిధి):ప్రజా నోట హసీనాభానో అక్బర్ ఖాన్ మాట వినిపిస్తూ మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎన్నికల సందడి మొదలైంది చాలాకాలం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో మూడో విడతలో ఎన్నికలు జరిగే విధంగా అభ్యర్థుల వద్ద నుండి అధికారులు నామినేషన్ దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమం చేపట్టారు ఇదిలా ఉంటే మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ గా జనరల్ మహిళ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి లు హసీనా భానో అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాస్, మహాదేవపూర్ సర్పంచ్ గా పోటీ చేసేందుకు గత వారం రోజుల నుండి ముమ్మరంగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను కుల సంఘ నాయకులను పార్టీ పార్టీ కార్యకర్తలతో సర్పంచ్ గా పోటీ చేసేందుకు బరిలో ఉన్నానని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రచారంలో నిమగ్నమయ్యారు ఇదిలా ఉంటే హసీనా బానో అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ని ఆశిస్తూ ఉండడంతో స్థానిక ప్రజలతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎవరికో అనే చర్చలు జరుగుతున్నాయి మరోవైపు మాజీ ఎంపీటీసీ చల్ల రమణ తిరుపతిరెడ్డిలు సైతం అధిష్టానం తమకు సానుకూలంగా ఉందంటూ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ఇదిలా ఉంటే గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో హసీనా భానో అక్బర్ ఖాన్ సర్పంచ్ గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో అపజయం పాలయ్యారు గత మూడు దశాబ్దాల క్రితం టిడిపి పార్టీతో అక్బర్ ఖాన్ తన రాజకీయ ప్రస్తావన ప్రారంభించి సర్పంచ్ గా ఎంపీపీగా పదవులు పొంది 2014లో జెడ్పిటిసి మహిళా రిజర్వేషన్ కావడంతో తన సతీమణి హసీనా భానో ను పోటీలో నిలబెట్టి ఘన విజయం సాధించారు మహాదేవపూర్ మండల కేంద్రంలో పాటు ఉమ్మడి మండలంలో తనకంటూ ఓటు బ్యాంకు తోపాటు ప్రజాదరణ ఉంది దానికి తోడు గత సర్పంచ్ ఎన్నికల్లో అపజయం అవ్వడంతో ప్రజల్లో ఈసారి సానుభూతితో ఓట్లు పడతాయని చర్చలు జరుగుతున్నాయి ఇదిలా ఉంటే మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బుధవారం నామినేషన్ వేశారు. తనకున్న ప్రజా ఆదరణతో పాటు రాజకీయ అనుభవంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు ప్రతిపక్ష నాయకులను మచిక చేసుకొని భారీ మెజార్టీతో గెలవాలనే సంకల్పంతో కార్యచరణ చేపడుతున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు అక్బర్ ఖాన్ సర్పంచ్ ఎన్నికలలో తన సతీమణి హసీనా భాను ను గెలిపించేందుకు తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగిస్తూ చురుగ్గా కృషి చేస్తున్నాడని ప్రజా నోట అక్బర్ ఖాన్ ఇస్ బ్యాక్ అనే చర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి హసీనాబానో అక్బర్ ఖాన్ కు టికెట్ వస్తే భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిచే అవకాశాలు ఉన్నాయనే ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి.!

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి జగనాథపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గాడి పెల్లి రవి



రాయపర్తి డిసెంబర్ 4 (వృదయం ప్రతినిధి): మండలంలోని జగనాథపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గా గాడి పెల్లి రవి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలుపరిష్కరించడంలో ముందుంటామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్య అయినా తీర్చడాన్ని గ్రామ అభివృద్ధి చేయడానికి స్వతంత్ర అభ్యర్థి భారీలో దిగి ఇంటింటా ఉంగరం పట్టుకొని ప్రచారం చేస్తుంటే ప్రతి వాడలో తిరుగుతూ తప్పకుండా మీ అమూల్యమైన ఓటు ఈసారి నన్ను గెలిపించితే అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# రూ.1.20 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, డిసెంబరు 04 (వృదయం జిల్లా ప్రతినిధి) : అవసరమున్న ప్రతి డివిజన్ లలో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 4 వ డివిజన్ అక్షర కాలనీ,యాదవ నగర్ మరియు 9 డివిజన్ గణేష్ నగర్ లలో సూమరు రూ.1.20 కోట్లతో సీసీ రోడ్డు,సీసీ డ్రైన్ లు మరియు పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆయా వార్డులలో స్థానిక ప్రజలతో కలిస్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు.చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ని సత్కరించికుని కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అడిగిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ప్రతి పనిని త్వరగతిన పూర్తిచేసేలా అధికార యంత్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతి డివిజన్లలో అభివృద్ధి పర్యటనలు చేస్తున్న క్రమంలో ప్రజలనుంచి విశేష ఆదరణ కనిపిస్తుందని అన్నారు.వచ్చే ఏడాది చివరకి నియోజవకర్గ పరిధిలో ప్రధాన,అత్యవసర రోడ్లు,డ్రైన్ ల నిర్మాణాలు పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు.పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాల విషంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.అధికారులు సైతం జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో వెళ్లి పర్యటనలు చేయాలని సూచించారు.నాణ్యత ప్రమాణాల్లో తేడావస్తే అధికారులు,సంబధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా కేదారి గీత నామినేషన్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వృదయం జిల్లా ప్రతినిధి) : మహాదేవపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత గురువారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.కేదారి గీత నామినేషన్ ప్రక్రియను పార్టీ నాయకులతో కలిసి మొదట స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు పూజల అనంతరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించి పెద్ద సంఖ్యలో తమ బలాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీగా వచ్చి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో తన నామినేషన్ పత్రాలను సమర్పించారు ఈ సందర్భంగా కేదారి గీత మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామంలో మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, అలాగే మెరుగైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, మహాదేవపూర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీపతి బాపు, పెండ్యాల మమతా మనోహర్,పోత వెంకట స్వామి, సిరంగి రవి, అలీమ్, వెన్నంపల్లి మహేష్, ఆన్కారి ప్రకాష్, సల్మాన్ ఖాన్, ఇస్తాక్, కలికోట దేవేందర్, షంషేర్ బేగ్, రమేష్, తడకల రమేష్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎడపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గౌరీ శ్రీనివాస్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వృదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గౌరీ శ్రీనివాస్ గురువారం నామినేషన్ వేశారు గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎడపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా పదవి పొందిన శ్రీనివాస్ ప్రజలకు సేవనందిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ప్రజలలో సంపాదించుకున్నారు గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తూ పార్టీ అధిష్టానంలో సైతం తనకంటూ ప్రత్యేక మార్కును సంపాదించుకున్నారు ప్రజా ఆదరణ ఉన్న శ్రీనివాస్ కు బి ఆర్ ఎస్ పార్టీ టికెట్ దక్కే అవకాశం ఉండడంతో ఎడపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్ కావడంతో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం శ్రీనివాస్ సతీమణి గౌరీ శ్రీనివాస్ కు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు టికెట్ కేటాయించారు దానితో కాలేశ్వరం గ్రామంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ వేశారు. గ్రామ ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని గౌరీ శ్రీనివాస్ అన్నారు.

# చేన్నారావుపేట మండల్ లోని బిజెపి సర్పంచ్అభ్యర్థి గా నామినేషన్ వేసిన గూగులోత్ వీరన్న



చెన్నరావుపెట డిసెంబర్ 4 ( వృదయం ప్రతినిధి)చెన్నారావుపేట మండలం లోని కాల్ నాయక్ తండా గ్రామపంచాయతీ బిజెపి అభ్యర్థిగా రెండో రోజు నామినేషన్ కార్యక్రమంలో నామినేషన్ వేసిన గుగులోత్ వీరన్న నాయక్ బిజెపిని ఓటేసి గెలిపిస్తే నేను వచ్చే పనులను గ్రామానికి అభివృద్ధికి వాడుతానని చెప్పారు బిజెపి అభ్యర్థిని ఓటేసి గెలిపిస్తే ఇదివరకు చేసిన ఊరును ఆగం చేశారు నేను బిజెపి అభ్యర్థిగా ముందు వరుసలో ఉండి గ్రామానికి ప్రతి ఒక్క పనిని పంచాయతీకి వచ్చే అభివృద్ధి పనులను సక్రమంగా చేస్తానని వాగ్దానం చేశాను ఈరోజు నామినేషన్ పత్రాలు ఎన్నికల్లో అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. వీరిలో నలుగురు వార్డ్ సభ్యులు నామినేషన్ వేశారు మిగతా నాలుగు రేపు చివరి రోజున నామినేషన్ వేయిస్తానని అన్నారు వీరితో బిజెపి కార్యకర్తలు నాయకులు తోడై వచ్చారు సీనియర్ నాయకుడు మాజీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అమ్ర నాయక్ గుగులోతూ నరేష్ లవడియా సుమన్ భానోత్ రమేష్ శీను హరిచంద్ర ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

*మండల పార్టీ అధ్యక్షుడు హరిబాబు*



ఖానాపురం, డిసెంబర్ 4 (వృదయం ప్రతినిధి):రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం నర్సంపేటలో నిర్వహించే బహిరంగ సభకు మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు పథకాలను పూర్తిస్థాయిలో అందజేస్తాం మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత



ఖానాపురం, డిసెంబర్ 4 (వృదయం ప్రతినిధి):మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలోని దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో దివ్యాంగులకు అందించే విధంగా తమ వంతు సహాయ సహకారం అందజేస్తానని మండల అభివృద్ధి అధికారిని మండల ఎన్నికల అసిస్టెంట్ అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి డి శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారిని పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా ప్రేమ అనురాగాలతో ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలుపుతూ, వికలాంగతత్వం చదువుకు అడ్డు కాదని పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని దివ్యాంగులకు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుపతి, ఉపాధ్యాయులు రాజకుమార్, రవి, ఈ ఈర్య ఐఆర్పిలు మహేందర్, రజిని వికలాంగుల విద్యార్థులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# చలి కాలంలో డ్రైవర్లు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వృదయం జిల్లా ప్రతినిధి):చలి కాలంలో డ్రైవర్లు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు భూపాలపల్లి జిల్లాలో చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పొగమంచు కారణంగా రోడ్లపై దృష్టి మందగించడం, వాహనాలు, పాదచారులు, సిగ్నల్స్ స్పష్టంగా కనిపించకపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున డ్రైవర్లు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పొగమంచు కారణంగా ప్రయాణం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున కొంచెం ముందుగానే బయలుదేరాలి అని అతివేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలి అని హైబీమ్ వలన పొగమంచు కాంతిని చెదరగొట్టి దృష్టి తగ్గించే ప్రమాదం ఉన్నందున లోబీమ్ లైట్లు మరియు ఫాగ్ లైట్లు ఉపయోగించాలని ముందు వెళ్తున్న వాహనం స్పష్టంగా కనిపించకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షిత దూరం పాటించాలని రోడ్డుపై స్పష్టత లేని పరిస్థితుల్లో లేన్ క్రమశిక్షణను తప్పకుండా పాటించాలని అవసరమైతే కొద్దిగా కిటికీ అద్దాలు దించి దృష్టి మెరుగుపర్చుకోవాలని పొగమంచు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొంతసేపు వాహనాన్ని ఆపి, పరిస్థితి సరిగా ఉన్న తర్వాత ప్రయాణం కొనసాగించాలని వాహనం ముందు–వెనుక అద్దాలు, వైపర్లు, డీ-ఫ్రాస్టర్లు శుభ్రంగా సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని మలుపులు, మారే దిశలలో ముందుగానే ఇండికేటర్లు ఇవ్వాలని రోడ్లు తడిగా, స్లిప్పరీగా ఉండే అవకాశం ఉన్నందున సడన్ బ్రేకింగ్‌ను నివారించి, నెమ్మదిగా బ్రేక్ వేయాలి.చలి కాలంలో రోడ్డు భద్రత ప్రతి డ్రైవర్ బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

# పోలింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వృదయం జిల్లా ప్రతినిధి): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి,మొగుళ్లపల్లి మండలాలలోని 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంగం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది కలిపి మొత్తం 1939 మంది సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి



హనుమకొండ, డిసెంబరు 04 (వృదయం జిల్లా ప్రతినిధి): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని నిర్వహించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులతో పాటు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాతకు జేజేలు బ్రహ్మరథం పడుతున్న పర్లపల్లి గ్రామ ప్రజలు



భూపాలపల్లి డిసెంబర్ 4 వృదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల పర్లపల్లి గ్రామంలోని ప్రజలు అభివృద్ధి ప్రదాతకు జేజేలు పలుకుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జోరుక సదయ్య ఎన్నికల బరిలో నిలిచారు. ఆయన ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. 2005లో రాజకీయ రంగ ప్రవేశం చేసి, గండ్ర వెంకటరమణారెడ్డి ఆశీస్సులతో తన సతీమణి జోరుక ప్రేమలతను మొగుళ్లపల్లి ఎంపీపీగా గెలిపించుకున్నారు. మండలంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి..ప్రజల మనసును గెలుచుకున్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకునిగా..అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతులు పొందిన జోరుక సదయ్య 2018లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తన సతీమణి జోరుక ప్రేమలతను సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. అనంతరం 2019లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసి 11 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది, మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గ్రామంలోని ప్రజలు, పెద్దల మద్దతును కూడగట్టుకుంటూ..విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అభివృద్ధి అంటేనే జోరుగా సదయ్య అనే విధంగా పేరు ప్రఖ్యాతులను గడించిన జోరుక సదయ్య వైపే పర్లపల్లి గ్రామ ప్రజలు మొగ్గు చూపుతుండడంతో ఆయన గెలుపు సునాయాసం అంటున్నారు గ్రామస్తులు.

# ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలి.. 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్..



వరంగల్ ఈస్ట్ (వృదయం ప్రతీ నిధి )డిసెంబర్ 4 మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా 37వ డివిజన్ లోని MM నగర్ లో కార్పొరేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పైన ప్రజలకు అవగాహనా కార్యక్రమం లో భాగంగా స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి రెండు చేతబుట్టలు అందించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ క్లిన్ సిటీగా వరంగల్ నగరాన్ని తీర్చి దిదేందుకు ప్రజలందరు ముందడుగు వేయాలను మున్సిపల్ సిబ్బందికీ తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో rp కౌసర్, అబ్సర్వర్ పస్తాం రజిత, కాలనీ అధ్యక్షులు సింగరపు ఏలీయా, రవి, జగన్, ఐలయ్య, రాజు, ధర్మా, సంబరాజు, సంధ్య లతో పాటు జవాన్ అఖిల్, శ్యామ్, ప్రభు, కిరణ్, దశరత్ లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఓపెన్ యూనివర్సిటి
# ఎగ్జామ్ ఫీజు చివరి తేదీ డిసెంబర్ 27

### ప్రిన్సిపాల్ మల్లం నవీన్

**నర్సంపేట డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధమ, తృతీయ, ద్వితీయ, సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 1, 3, 5, సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించుటకు చివరి తేదీ. 27 డిసెంబర్ 2025 వరకు చెల్లించాలని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, మరియు కోఆర్డినేటర్ డాక్టర్ వి. పూర్ణచందర్ తెలిపారు. పరీక్ష తేదీలు ఐదవ సెమిస్టర్ 7 ఫిబ్రవరి 2026 నుండి 12 ఫిబ్రవరి 2026 వరకు మూడో సెమిస్టర్ 13 ఫిబ్రవరి 2026 నుండి 20 ఫిబ్రవరి 2026 వరకు 1వ సెమిస్టర్ 22 ఫిబ్రవరి 2026 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఇతర వివరాలకు స్టడీ సెంటర్ చరవాణి నెంబరు 7382929577 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ల జారి, వినియోగంపై శిక్షణ

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్, (వు దయం ప్రతి నిధి)**

మహబూబ్‌నగర్ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ ఈ నెల 11 న నిర్వహించనున్న నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ల జారీ,పంపిణీ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, స్టేజ్–1 రిటర్నింగ్ అధికారులు (ROs), జోనల్ అధికారులతో ప్రత్యక్షంగా, వెబెక్స్ ద్వారా విస్తృత శిక్షణ నిర్వహించారు.శిక్షణ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ నెల 11న గండీడ్, నవాబ్‌పేట్, రాజాపూర్, మోహమ్మదాబాద్, మహబూబ్‌నగర్ మండలాల్లో జరగనున్నాయని గుర్తుచేశారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు కూడా తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున,
పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీని అత్యంత శ్రద్ధతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆమె తెలిపారు. రక్షణ దళాల్లో పనిచేస్తున్న సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్లు గురువారం సాయంత్రంలోపు తప్పనిసరిగా పంపాలంటూ ఆమె స్పష్టం చేశారు. అయితే, సర్వీస్ ఓటర్ల జాబితాను ముందుగా సంపాదించి, గ్రామ పంచాయతీ వారీగా, వార్డు వారీగా వర్గీకరించాలని నోడల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. వారి ప్రస్తుత పని స్థలం చిరునామాలను సేకరించి సంబంధిత స్టేజ్–1 ROsకి పంపాలని ఆదేశించారు.
ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు ప్రివెంటివ్ డిటెన్షన్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు జారీ చేయాలంటే Form–14 ద్వారా ముందస్తు నమోదు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ Form–14 సమర్పించిన వారికే పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని అధికారులకు ఆమె సూచించారు.ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు సులభంగా ఓటు వేయడానికి ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఉప తహసీల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు.పోస్టల్ బ్యాలెట్‌ల జారీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా పనిచేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఎన్నికల హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదివి అనుసరించాలని కలెక్టర్ మరోసారి సూచించారు.
ప్రత్యక్షంగా ఓటు వేయలేని వారి ఓటు హక్కును రక్షించే ఈ కీలక ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు చేయకుండా నిర్వహించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి. హార్టికల్చర్ డి.డి వేణుగోపాల్, మాస్టర్ ట్రైన శ్రీకాంత్, stage _1 , రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన
# సాధారణ ఎన్నికల పరిశీలకు రాలు

**మహబూబ్ నగర్ ,( వుదయం ప్రతినిధి)**

జడ్చర్ల మండలం గంగా పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐ.ఏ.ఎస్పరిశీలించారు.
ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు.
వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు.



# వైద్య సిబ్బందితో వైద్యాధికారి సమీక్ష సమావేశం

**గద్వాల, (వు దయం ప్రతినిధి);**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ జె. సంధ్య కిరణ్ మై, జిల్లాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రిపోర్టింగ్ సూపర్వైజర్లకు, సెక్టార్ సూపర్వైజర్లకు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ప్రోగ్రాంలలో వైద్య సిబ్బందికి టార్గెట్లు, అచీవ్మెంట్ ల గురించి తెలుపుతూ, ప్రతి గర్భిణీ స్త్రీ ని గర్భం దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకుని, నాల్గవ నెల నుండి ఐఎఫ్ఏ టాబ్లెట్లు, కాల్షియం టాబ్లెట్లు ప్రతినెల ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రతి కాన్పు అయ్యేటట్లు గర్భిణీ స్త్రీలను మోటివేషన్ చేయాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలని, హైరిస్క్ గర్భిణీ స్త్రీలను జిల్లా ఆస్పత్రికి రెఫెర్ చేయాలని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, అబార్షన్స్, శిశు మరణాలు, మాతృ మరణాల పై ప్రతినెల సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూపర్వైజర్లందరూ ఆశలు చేసే ప్రతి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని( బుధవారం, శనివారం)పర్యవేక్షించాలని, అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి గల్ల పరీక్ష కొరకు, టీబి యూనిట్ కి రెఫెర్ చేయాలని, అనుమానిత కుష్ఠ వ్యాధిగ్రస్తులను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రెఫెర్ చేయాలని, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, ఆదేశించారు. అనంతరము డాక్టర్.మొహమ్మద్ అస్గర్ అలీ ( ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ ) మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ అయిన హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధిలను స్క్రీనింగ్ చేసేటట్లు సూపర్వైజర్లు పర్యవేక్షించాలని , త్వరలోనే ఎన్ సిడీ స్క్రీనింగ్ లో తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రములను తనిఖీ చేస్తానని ఆదేశించారు.
సమీక్ష సమావేశానికి డాక్టర్ అస్గర్ అలీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.జి.రాజు, డాక్టర్ ప్రసూన రాణి, నరేంద్రబాబు డీపీఎల్ఎమ్, కే. మధుసూదన్ రెడ్డి ఇన్చార్జి, డిప్యూటీ డెమో, జె. తిరుమలేష్ రెడ్డి ఏఎస్ఓ, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి , జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రిపోర్టింగ్ సూపర్వైజర్లు, ఎమ్ హెచ్ ఎన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట వుదయం ప్రతినిధి.**



ఎంసిపిఐ(యు) జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఆచరణలో విస్మరిస్తున్న ప్రభుత్వాల విధానాలను పోరాటాలతోనే బుద్ధి చెప్పాలన అన్నారు. వివిధ ప్రజా సంఘాలకు చెందిన యువకులు చుక్క ప్రశాంత్ నాయకత్వంలో ఎంసిపిఐ(యు) ప్రజా సంఘాల్లో చేరిన సందర్భంగా వారికి ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జన్ను రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మౌలిక సదుపాయాల కల్పనకై పని చేయాల్సింది పోయి అవినీతి అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతూ అధికారమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని, శ్రమజీవులంతా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాన్ని ఏకైక శరణ్యమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల హామీలను విస్మరించిన పాలక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ రాజకీయ విలువల స్థాపన కోసం ఎం సి పి ఐ (యు) పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని కోరారు. పార్టీ ప్రజా సంఘాల్లో చేరిన వారిలో చుక్క ప్రశాంత్, ఇస్లావత్ కళ్యాణ్, జిల్లా మహేష్ కుమార్, గౌరీ రాజ్ కుమార్, బానోతు నితిన్, భానోత్ జగన్, దిడ్డి విష్ణు, దినేష్, సాయి, కృష్ణ, పవన్, సన్నీ, రాకేష్, బిందు, సాయిరాం, అజయ్ కుమార్, వినయ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోనె కుమార స్వామి, నర్రా ప్రతాప్, కన్నం వెంకన్న, మంద రవి, కుసుంబ బాబూరావు, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, వంగల రాగసుద, కనకం సంధ్య, విద్యార్థి నాయకులు జన్ను రమేష్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబ్ నగర్ ( వుదయం ప్రతినిధి)**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆరోపించారు.జిల్లా కేంద్రంలోని బికే రెడ్డి కాలనీలో గురువారం జరిగిన బీసీ జాగృతి సేన నాయకులసమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ మాటను కాదని సీఎం స్థానిక సంస్థల ఎన్నికలలో 17 శాతం రిజర్వేషన్ లు కేటాయించి బీసీలను దగా చేశారని ఎద్దేవా చేశారు.ఎన్నికలలో అధికార పార్టీ సానుభూతి పరులను ఓడించాలని ఈ సందర్భంగా బీసీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.
ఇండియా కూటమి లోక్ సభ సభ్యులతో కలిసి ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రైవేట్ బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి రిజర్వేషన్ల అమలుకై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం తప్ప అధికారంలోకి వచ్చాక ఏ రాజకీయ పార్టీ కూడా చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలన్న డిమాండ్ ను పట్టించుకోవడంలేదని విమర్శించారు.కేవలంఓటు వేసే యంత్రాలుగా, సంపద సృష్టించే మనమనసులుగా చూస్తున్నారు తప్ప పాలనాలో భాగస్వామ్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన లోకసభ,రాజ్యసభసభ్యులందరూ ప్రస్తుత శీతాకాల పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లుకై పోరాడాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో నాయకులు నరేందర్, హరి, సంతోష్, గణేష్, మోహన్, శివ, ఉపేందర్, బాలు, శ్రీకాంత్, వేణు, రవి, రామ్ చరణ్, సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట ( వుదయం ప్రతినిధి)**




ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరియ విశ్వవిద్యాలయం మెడికల్ వింగ్ విభాగం తరపున నశా ముక్త భారత్ అభియాన్ ర్యాలీని కలెక్టరేట్ ఆవరణలో గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు బ్రహ్మకుమారి టీచర్ అక్కయ్యలు బి కే మంజుల, జయ, బీకే అన్నయ్యలు రిటైర్డ్ జిల్లా రవాణా అధికారి ఎల్ వీరస్వామి పాల్గొన్నారు. ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని బ్రహ్మకుమారి సంస్థను అభినందించారు.
కాగా 21 సెంచరీని అడిక్షన్ ఫ్రీ భారత్గా చేయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నాయని, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ వారు బ్రహ్మకుమారి సంస్థతో ఎం ఓ యు మెమొరండం ఆఫ్ అండర్ స్టాండింగ్ కుదుర్చుకున్నారు. 2023 నుంచి దేశవ్యాప్తంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఈ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని, అందులో భాగంగానే నారాయణ పేట జిల్లాలో గురువారం ఈ మంచి కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని ఆ సంస్థ సభ్యులు తెలిపారు. అడిక్షన్ అంటే నశ డ్రగ్స్ మాత్రమే కాదు టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ ఇందులో 90 శాతం యువత (15 –25 ) సంవత్సరాల వారు ఉన్నారనీ, దానికి ముఖ్య కారణం పని ఒత్తిడి– ఒత్తిడి నుండి ముక్తి కావాలి అంటే బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ మంచి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరం అన్నారు. టొబాకో ధూమపానం వ్యసనం వల్ల మన దేశంలో రోజుకు 2500 నుండి 3000 మంది మరణిస్తున్నారని డ్రగ్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈరోజు నారాయణపేట లోని వివిధ కాలేజీలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.



## పోటీ చేస్తున్న అభ్యర్థులు
# రోజువారి ప్రచార ఖర్చులు నమోదు చేయాలి

**మహబూబ్ నగర్ ( వుదయం ప్రతినిధి)**

ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు రోజు వారీ ప్రచార వ్యయ ఖర్చులు నమోదు చేయాలి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కు నామినేషన్లు ,ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం పోటీ చేస్తున్న అభ్యర్థులు బరిలో మిగిలారు వారికిఎన్నికల చిహ్నాల కేటాయింపుకు అనంతరం, రిటర్నింగ్ అధికారి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పోటీచేస్తున్న అభ్యర్థులతో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస బాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన చట్టపరమైన నిబంధనలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల అమలు గురించి సమగ్రంగా వివరించారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం, 04 వ తేదీన తొలి దశలోని పోటీ చేసే అభ్యర్థులతో గండీడ్, మహమ్మదాబాద్, మహబూబ్‌నగర్, నవాబ్‌పేట్, రాజాపూర్ మండల కేంద్రాలలో ఈ సమావేశాలు నిర్వహించబడ్డాయి.ఈ సమావేశానికి ఎన్నికల వ్యయ నోడల్ అధికారి టైటస్ పాల్ ఎంపీడీవో, ఏ ఈ ఓ లు హాజరై అభ్యర్థులకు పలు అంశాలను వివరించారు.రోజు వారీ ఖర్చు నమోదు పుస్తకాలను సమగ్రంగా నిర్వహించాలని, ఎన్నికల వ్యయ లెక్కల కోసం నోటిఫైడ్ రేటు పట్టికను ఉపయోగించాలని,సభలు, వాహనాలు ఇతర ప్రచార కార్యక్రమాల కోసం సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపు ఎన్నికల లో పోటీచేసిన ప్రతి అభ్యర్థి విధిగా తాము నిర్వహించిన ఎన్నికల ఖర్చుల వివరాలను సంభందించిన ఎంపీడీఓ లకు సమర్పించాలన్నారు.

# బరి పాదయాత్ర స్వామికి డాక్టర్ కాకర్ల ఘన సన్మానం

**నారాయణపేట టౌన్, (వుదయం ప్రతినిధి)**



శబరి పాదయాత్ర స్వామికి డాక్టర్ కాకర్ల భీమయ్య గురువారం ఘన సన్మానం చేశారు. నారాయణపేట జిల్లా పల్లెర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్,హనుమంతు గత రెండు సంవత్సరాల నుండి శబరిమల యాత్రకు పాదయాత్రగా వెళుతున్న సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య ఆయన నివాసంలో ఘనంగా శాలువా కపి సన్మానం చేశారు. పల్లెర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్ రెండు సంవత్సరాలు,హనుమంతు ఐదు సంవత్సరాలుగా శబరి యాత్రకు పాదయాత్ర వెళుతున్నారు.కాగా హైదరాబాదులోని గణేష్ ఆలయం నుండి శబరి వరకు దాదాపు 1350 కిలోమీటర్ల దూరం వీరు నడుచుకుంటూ వెళ్లడంతో వీరిని అయ్యప్ప కరుణ కటాక్ష ఉండాలని మనసారా కోరుకుంటూ అఖిల భారత దీక్ష అయ్యప్ప ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య కోరారు. అయ్యప్ప ఆశీర్వాదంతో ప్రతి సంవత్సరం వీరి పాదయాత్ర ఇలాగే కొనసాగాలని ఆయన కోరారు. 26 అక్టోబర్ నాడు ప్రారంభించిన ఈ పాదయాత్ర 29 నవంబర్ నాడు ముగించి శబరిమల లోని అయ్యప్ప దర్శనం చేసుకుని డిసెంబర్ 1న తమ ప్రాంతానికి చేరుకున్నట్లు వారు తెలిపారు. ఈ పాదయాత్రలో దాదాపు 550 మందికి పైగా ఈ పాదయాత్రలు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కు చెందిన నవీన్ గురుస్వామి వీరికి భోజన సౌకర్యం కల్పించినట్టు ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా నుండి చంద్రయ్య గౌడ్ హనుమంతు గత ఐదు సంవత్సరాల నుండి ఈ పాదయాత్ర కొనసాగించడంతో వీరిని వారు అభినందించారు.
ఈ పాదయాత్రలో ఆర్ ఎల్ నాయక్, రింకు,రవి,దయానంద రెడ్డి, రవికుమార్ యాదవ్, సుధాకర్,రామకృష్ణలతోపాటు తదితరులు ఉన్నారు.

## పొగ మంచు సమయంలో
# వాహనదారులకు జాగ్రత్తలే రక్షణ

### ఎస్పీ డి జానకి

**మహబూబ్ నగర్ ( వుదయం ప్రతినిధి)**



జిల్లాలో శీతాకాలం తీవ్రత పెరగడంతో ఉదయం,రాత్రి వేళల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల రహదారులపై ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ప్రమాదాలు నివారించేందుకు వాహనదారులు అందరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,జాగ్రత్తలే రక్షణ కల్పిస్తాయనీ జిల్లా ఎస్పీ డి. జానకి సూచించారు.ఈ సందర్భంగా ఆమె వాహనదారులకు పలు సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా
స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.హై బీమ్ వాడకూడదని, లో బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలని చెప్పారు. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలని,రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలనీ అన్నారు. ముఖ్యంగా సడన్ బ్రేకులు వాడకూడదని,రోడ్డు తడి ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు.టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలని,రాత్రి,తెల్లవారుజామున ప్రయాణాలు చేయటాన్ని అవసరమైనంత వరకు నివారించాలని,ఈ సమయంలో పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలనీ,
చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుందన్నారు.ఫోర్ వీలర్ డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి కూడ ఆమె మాట్లాడుతూ... ఫాగ్ ల్యాంప్స్ లేదా లో బీమ్ లైట్లు మాత్రమే వాడాలని,వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలనీ,ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3 లేదా 4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలనీ సూచించారు.డిఫాగర్ వాడాలని,విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలని,విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు హాజర్డ్ లైట్లు వాడాలనీ,పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దన్నారు.రోడ్ లైన్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలని,వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా ఉన్నాయో ముందుగానే తనిఖీ చేసుకోవాలని తెలిపారు.సడన్ బ్రేకులు, వేగ మార్పులను నివారించాలని,రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని,విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండాలని,ప్రజల భద్రతే మా ముఖ్య లక్ష్యం అని ఆమె సూచించారు.శీతాకాలంలో రోడ్లపై ప్రయాణించే ప్రతీ ఒక్కరూ పై సూచనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్పీ డి. జానకి వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.



## రిజర్వేషన్ల వివరాలు
# సరిచూసుకొని నామినేషన్లు స్వీకరించాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్

**గద్వాల డి,(వు దయం ప్రతినిధి);**

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఆయా పంచాయతీలకు ఖరారు చేసిన రిజర్వేషన్లను సరిచూసుకొని పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో ఉన్న జెడ్పిహెచ్ఎస్ భవనంలో క్లస్టర్1, క్లస్టర్2 నామినేషన్లను స్వీకరించు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ ఎర్రవల్లితో పాటు సాసనోలు, ఆర్. గార్లపాడు, తిమ్మాపూర్, షేక్ పల్లె, బీచుపల్లి, జింకలపల్లి, కొండేరు, బి. వీరాపూర్ గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లను కూడా స్వీకరిస్తుండడంతో ఆయా పంచాయతీల ఓటర్ లిస్టును పరిశీలించారు. పోటీ చేయు అభ్యర్థులు పూరించాల్సిన వివిధ దరఖాస్తులను, నామినేషన్ వేసేందుకు అవసరమైన ఇతర సామాగ్రిని రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. నామినేషన్లు వేసేందుకు వచ్చే వారికి తగిన సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందికి సూచించారు. సర్పంచు, వార్డు సభ్యులు పదవులకు పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలనీ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. పోటీ చేయు అభ్యర్థులు గ్రామ పంచాయితీకి చెల్లించాల్సిన పన్నులు పెండింగ్లో ఉండకుండా కట్టించు కోవాలన్నారు. నామినేషన్ల డిపాజిట్ స్వీకరించాక అభ్యర్థులకు రసీదును అందజేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను విధిగా నామినేషన్ వేసిన వారికి అందజేయాలన్నారు.
నామినేషన్ వేసిన వారి వివరాలను ఎప్పటికప్పుడు టీ–పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల లోగా నామినేషన్ కేంద్రం లోపల ఉన్న వారి నుంచి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, నిర్దేశిత సమయం మించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలోకి అనుమతించరాదన్నారు. ఈ పర్యటనలో ఎర్రవల్లి మండల తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్, తదితరులున్నారు.



# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**వెల్దండ ,(వు దయం ప్రతినిధి) ;**

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని తిమ్మినోని పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మూడ వత్ శారద హరికిషన్ నాయక్ ఓటర్లను అభ్యర్థించారు గురువారం గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు ఈనెల 11న నిర్వహించే ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు గతంలో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ప్రజలు పనిచేసే నాయకులని ఎన్నుకోవాలని కోరారు మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గిరిజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



## మాజీ సీఎం కు నివాళులర్పించిన పేట ఎస్పీ

**నారాయణపేట , ( వుదయం ప్రతినిధి)**

మాజీ ముఖ్యమంత్రి, ప్రకాశవంతమైన ప్రజా జీవితానికి ప్రతీకగా నిలిచిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో,
జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గురువారం నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూరోశయ్య రాజకీయాలలో దశాబ్దాల పాటు వివిధ కీలక బాధ్యతలు నిర్వహించి, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేసిన ప్రజా నాయకుడు అని అన్నారు. ఆయన నిర్వాహణా ప్రతిభ, సరళమైన జీవన విధానం ప్రజలకు ఆదర్శమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, జిల్లా పోలీస్ శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం-వెండి ధరలు సడన్ డ్రాప్..

హైదరాబాద్‌లోని బులియన్ మార్కెట్ ఈరోజు ఒక్కసారిగా మార్పు చెందింది. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్స్ మరియు స్థానిక డిమాండ్ కారణంగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ మార్పు రత్నాల షాపుల్లో కొనుగోలుదారుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా, పండుగలు, వివాహాల సీజన్‌లో ఇలాంటి డ్రాప్ ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. మార్కెట్ విశ్లేషకులు ఈ తగ్గుదల తాత్కాలికమేనని, త్వరలో మళ్లీ పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ బంగారం ధరలు ఈరోజు గణనీయంగా పడిపోయాయి. 10 గ్రాములకు రూ.220 తగ్గి, ఇప్పుడు రూ.1,30,360కు చేరాయి. ఈ మార్పు పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే వారికి పెద్ద లాభంగా మారింది. గత కొన్ని రోజుల్లో ధరలు ఎక్కువగా ఉండటంతో, ఇప్పుడు ఇది సరైన సమయంగా మారింది. రత్నాల డిజైనర్లు కూడా ఈ రేట్లతో కొత్త మోడల్స్‌ను తయారు చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. 22 క్యారెట్ పసిడి ధరలు కూడా ఇదే రీతిలో తగ్గాయి. 10 గ్రాములకు రూ.200 పతనమై, ఇప్పుడు రూ.1,19,500 పలుకుతోంది. ఈ రేట్ గ్రామ జ్యువెలరీలకు మరింత అందుబాటులా మారింది. సాధారణ కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని పొందుతున్నారు. మార్కెట్ ట్రేడర్లు ఈ తగ్గుదలకు గ్లోబల్ ఎకనామిక్ ఫ్యాక్టర్లను కారణం గా చెబుతున్నారు. వెండి ధరలు కూడా గణనీయంగా తగ్గాయి, కేజీకి రూ.1,000 పడిపోయి రూ.2,00,000 గా ఉన్నాయి. ఇది ఇండస్ట్రియల్ యూస్‌లో వెండిని ఉపయోగించే వ్యాపారులకు మంచి వాతావరణాన్ని సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ధరలు దాదాపు సమానంగానే ఉన్నాయి. ఈ మార్పు మొత్తం దక్షిణ భారత మార్కెట్‌కు ప్రభావం చూపుతోంది.




# బీమా కవచ్, ప్రొటెక్షన్ ప్లస్..
# ఎల్ఐసీ నుంచి రెండు కొత్త స్కీమ్స్

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. మరో రెండు కొత్త పథకాల్ని ఆఫర్ చేస్తోంది. వీటిల్లో ఎల్ఐసీ బీమా కవచ్– నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ఒకటి.ఇది ప్యూర్ రిస్క్ కవరేజీ అందిస్తుంది. మరొకటి ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ స్కీమ్.. ఇది నాన్ పార్టిసిపేటింగ్, లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్. ఈ రెండు ప్రొడక్ట్స్.. భారతదేశంలోని పౌరులు మాత్రమే కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ఇది ఎల్ఐసీ ఉత్పత్తుల శ్రేణిని మరింత మెరుగుపరుస్తుందని.. ఇంకా మార్కెట్ ఉనికిని మరింత విస్తరించి బలోపేతం చేస్తుందని ఎల్ఐసీ నమ్ముతోంది. ఎల్ఐసీ బీమా కవచ్ ప్లాన్ విషయానికి వస్తే ఇది ఇండివిడ్యువల్, నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ ప్యూర్ రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ప్రధానంగా ఈ ప్లాన్ జీవిత బీమా రక్షణపైనే దృష్టి సారిస్తుంది. ఇక్కడ పాలసీదారు.. పాలసీ వ్యవధిలోనే మరణించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తుందని చెప్పొచ్చు. నాన్ పార్టిసిపేటింగ్ అంటే ఇక్కడ బోనస్ వంటివి ఉండవు. అంటే మెచ్యూరిటీపై బోనస్ లభించదని చెప్పొచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ కాదు కాబట్టి.. పెట్టుబడి నష్టభయాలు ఏం ఉండవని తెలుసుకోవాలి. ఈ ప్లాన్ గురించి పూర్తి సమాచారం.. డిసెంబర్ 3న స్కీమ్ లాంచ్ అయిన తర్వాత తెలుస్తుందని చెప్పొచ్చు. ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ అనేది ఒక సేవింగ్స్ ప్లాన్. ఇది నాన్ పార్టిసిపేటింగ్ స్కీమ్. అయితే బీమా కవచ్‌కు భిన్నంగా ఇది మార్కెట్ లింక్డ్ ఇండివిడ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. అంటే పెట్టుబడిపై నష్టభయం ఉంటుంది. అయితే ఇక్కడ జీవిత బీమా రక్షణ అందిస్తూ.. పొదుపు ప్రయోజనాల్ని కూడా కల్పిస్తోంది. రెండు రకాల ప్రయోజనాలు ఉంటాయన్నమాట. వ్యక్తిగతంగా, అలాగే కుటుంబ పరంగా భద్రత, పెట్టుబడి సదుపాయాల్ని అందిస్తోంది.అంతకుముందు కూడా ఎల్ఐసీ.. అక్టోబర్ నెలలో రెండు కొత్త ప్రొడక్ట్స్ తీసుకొచ్చింది. అవి మహిళల కోసం ఉద్దేశించిన ఎల్ఐసీ బీమా లక్ష్మి ఒకటి కాగా.. మరొకటి ఎల్ఐసీ జన్ సురక్షా ప్లాన్. ఇవి ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు రెండు కొత్త పథకాల గురించి పూర్తి సమాచారం కోసం ఇంకొక్క రోజు ఎదురుచూడాలి. ఎల్ఐసీ ఇటీవల జులై–సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 10,098 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 31 శాతం ఎక్కువ. నికర ప్రీమియం ఆదాయం రూ. 1,26,930 కోట్లుగా నమోదైంది. ఎల్ఐసీ షేర్ ధర సెషన్‌లో స్వల్పంగా పెరిగి రూ. 883 వద్ద ముగిసింది. మార్కెట్ విలువ రూ. 5.59 లక్షల కోట్లుగా ఉంది.




# మరో 28 పైసలు పడిపోయిన రూపాయి విలువ..

గత కొంత కాలంగా రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతూనే ఉంది. తాజాగా మరో 28 పైసలు పడిపోయి.. కార్డు కనిష్ట స్థాయికి పతనం అయింది. దీంతో భారత రూపాయి విలువ నేటి ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించింది. ఈ రోజు ఒక డాలర్‌తో పోలిస్తే ?90.43 వద్ద చారిత్రక కనిష్ట స్థాయిని నమోదు చేసింది. డాలర్ బలపడటం, దేశీయంగా పెరిగిన డిమాండ్ కారణంగానే ఈ పతనం సంభవించింది. విదేశీ పోర్ట్‌ఫోల ియో ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకోవడం, అలాగే ముడి చమురు వంటి వస్తువుల దిగుమతి దారులు డాలర్ల కోసం నిరంతరం డిమాండ్ చేయడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా, భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఆలస్యం కావడం, అనిశ్చితి కొనసాగడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్లలో జోక్యం చేసుకుంటున్నప్పటికీ, డాలర్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను అదుపు చేయలేకపోతోంది. రూపాయి ఈ విధంగా బలహీనపడటం దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా దిగుమతులపై ఆధార పడిన పరిశ్రమలు, సామాన్యులపై తీవ్రమైన భారాన్ని పెంచే అవకాశం ఉన్నట్లు పారిశ్రామిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# ఇండిగో విమానాల రద్దుపై డీజీసీఏ దర్యాప్తు

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు, ఆలస్యంపై నియంత్రణ సంస్థ డీజీసీఏ బుధవారం దర్యాప్తును ప్రారంభించింది. ప్రస్తుత పరిస్థితికి కారణాలు, విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు తీసుకున్న ప్రణాళికలు, చర్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. డీజీసీఏ ఎప్పటికప్పుడు పరిస్థితులు, పరిణామాలను పరిశీలిస్తోందని, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించేందుకు విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు ఇండిగోతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇటీవల ఇండిగో ఇచ్చిన పనితీరుపై సమాచారం ప్రస్తావించిన డీజీసీఏ, నవంబర్‌లో మొత్తం 1,232 విమానాలను రద్దు చేసింది. వీటిలో సిబ్బంది, కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనల పరిమితుల కారణంగా 755 విమానాలు ఉన్నాయని తెలిపింది. అలాగే, విమానాశ్రయాల పరిమితుల కారణంగా 258, ఎయిర్ ట్రాఫి కంట్రోల్ వ్యవస్థ వైఫల్యం కారణంగా 92 విమానాలు, ఇతర కారణాలతో మరో 127 విమానాలు రద్దు అయ్యాయని ఇండిగో వివరించినట్టు డీజీసీఏ వెల్లడించింది. కాగా, దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో బుధవారం ఒక్కరోజే వివిధ ఎయిర్‌పోర్టులలో 100కి పైగా విమానాలను, రెండు రోజుల వ్యవధిలో 300కి పైగా విమానాలను రద్దు చేసింది. సిబ్బంది కొరత కారణంగా కొన్ని విమానాలను ఆలస్యంగా నడుపుతున్నట్టు, అనేక సేవల్లో అంతరాయం ఏర్పడిందని, కార్యకలాపాలను మరో 48 గంటల్లో సరిదిద్దనున్నట్టు ప్రకటించింది.




# అమెరికాకు మూడు రెట్లు
## పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

అంతర్జాతీయ వాణిజ్యంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఏడాది అక్టోబర్‌లో మనదేశం నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు మూడు రెట్లు పెరిగి 1.47 బిలియన్ డాలర్ల(రూ. 13.26 వేల కోట్ల)కు చేరుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో ఎగుమతుల 0.46 బిలియన్ డాలర్లు(రూ. 4,150 కోట్లు)గా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–అక్టోబర్ మధ్య కాలంలో అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 10.78 బిలియన్ డాలర్ల(రూ. 97 వేల కోట్లకు పైగా) పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 3.60 బిలియన్ డాలర్లు(రూ. 32.5 వేల కోట్లు)గా ఉందని డేటా పేర్కొంది. అమెరికా ప్రభుత్వం విధించిన అధిక టారిఫ్ సంబంధిత అనిశ్చితులు డిమాండ్, ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు స్థిరంగా ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. ప్రధాన కంపెనీలు ముఖ్యంగా యాపిల్ చైనా నుంచి భారత్‌కు ఉత్పత్తిని మార్చడం వల్ల మన దేశం నుంచి ఎక్కువ ఎగుమతులు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రభుత్వం స్థానిక తయారీకి విధానాలు, ప్రోత్సాహకాలతో మద్దతివ్వడంతో హై–ఎండ్ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మనదేశంలోనే తయారవుతున్నాయి. పెరుగుతున్న తయారీ, సరఫరా కారణంగా భారత్‌లో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల సామర్థ్యం ఊపందుకుంది. మరోవైపు ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు అమెరికా కొనుగోలుదారులకు భారత్ నుంచి ఎక్కువ కొనేందుకు కారణమయ్యాయి. ఈ పరిణామాలు యాపిల్‌తో పాటు శాంసంగ్, మోటొరోలా వంటి ఇతర స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు కూడా భారత్ నుంచి ఎగుమతులు పెంచేందుకు దోహదపడ్డాయి. వీటి విలువ



# అన్ని పాన్ మసాలా ప్యాకేజీలపైనా రిటైల్ ధర తప్పనిసరి

దేశం లోని పాన్ మసాలా వ్యాపారులకు వినియోగదారుల వ్యవహారాల శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. తయారు చేసే అన్ని పాన్ మసాలా ప్యాకేజీలు పరిమాణం లేదా బరువుతో సంబంధం లేకుండా లీగల్ మెట్రాలజీ(ప్యాకేజ్‌డ్ కమోడిటీస్) రూల్స్–2011 ప్రకారం, రిటైల్ సేల్ ధర(ఆర్ఎస్‌పీ), ఇతర తప్పనిసరి డిక్లరేషన్లను ప్యాకేజీపై కనబడేలా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధన 2026, ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిర్దేశించిన తేదీ నుంచి పాన్ మసాలా తయారీదారులు, ప్యాకర్లు, దిగుమతిదారులందరూ దీన్ని అమలు చేసేలా చూసుకోవాలని అధికారిక ప్రకటనలో ఆ శాఖ పేర్కొంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో గతంలో 10 గ్రాములు లేదా అంతకంటే తక్కువ బరువున్న చిన్న ప్యాక్‌లు కొన్ని డిక్లరేషన్‌ల నుంచి పొందిన మినహాయింపును కూడా కోల్పోతాయి. ఇప్పుడు, ఈ చిన్న ప్యాక్‌లు కూడా వాటి లేబుల్‌లపై రిటైల్ సేల్ ధరను ముద్రించాలి, 2011 నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని డిక్లరేషన్‌లను ప్రదర్శించాలి. ఈ నిర్ణయం వల్ల అన్ని ప్యాక్ పరిమాణాలలో పారదర్శక ధరల సమాచారం గురించి వినియోగదారులకు తెలుస్తుందని వినియోగదారుల వ్యవహారాల విభాగం తెలిపింది. చిన్న ప్యాక్‌లపై తప్పుదారి పట్టించే లేదా మోసపూరిత ధరలను నివారించడానికి, వినియోగదారులు సరైన సమాచారంతో ఉన్న ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో నిర్ణయం తీసుకునేందుకు సహాయపడుతుందని విభాగం పేర్కొంది.



# చిత్తుగా ఓడిన ఇండియా... ట్రెండింగ్ లో షమీ !



రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ దారుణంగా ఓడింది. 359 పరుగుల భారీ టార్గెట్ ను దక్షిణాఫ్రికా ముందు ఉంచినప్పటికీ, భారత్ ఓటమి పాలైంది. మొదటి వన్డేలో కూడా ఓటమి అంచు దాకా వెళ్లి, బతికి బయటపడింది. లేకపోతే మొదటి వన్డేలో కూడా మనోళ్లు ఓడిపోయేవాళ్లే. అయితే, రెండో వన్డేలో భారత్ ఓడిపోవడంతో, ఒక్కసారిగా మహమ్మద్ షమీ పేరు ట్రెండింగ్ లోకి వచ్చింది. ఇప్పటికైనా భారత జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఫ్యాన్స్. రెండో వన్డేలో హర్షిత్ రాణా, ప్రసిద్ కృష్ణ లాంటి అనుభవం లేని బౌలర్లకు ఛాన్స్ ఇచ్చి తప్పుచేశారని బీసీసీఐపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్ లో హర్షిత్ రాణా 70 పరుగులు ఇవ్వగా, ప్రసిద్ కృష్ణ 85 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఇద్దరు బౌలర్లు పరుగులు కట్టడి చేసి, వికెట్లు తీసి ఉంటే ఇండియా విజయం సాధించేది. కానీ హర్షిత్ రాణా, ప్రసిద్ కృష్ణ చెత్త ప్రదర్శన కనబరిచి, భారత్‌ను ఓడించారని మండిపడుతున్నారు. వన్డే వరల్డ్ కప్ 2023 సమయంలో 7 మ్యాచ్ లు ఆడి 24 వికెట్లు పడగొట్టాడు షమీ. ఛాంపియన్స్ ట్రోఫీలో 5 మ్యాచ్ లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శన చూసైనా, షమీని తుది జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సిరాజ్ కు కూడా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాగే షమీ లాంటి ప్లేయ ర ్లకు అ వ కాశ ం ఇవ్వకుండా బీసీసీఐ వ్యవహరిస్తే, భారత జట్టును కాపాడటం కష్టమే అంటున్నారు.

# భారీ మంచు వల్లే బౌలింగ్ కష్టమైందన్న కెప్టెన్ రాహుల్



...ఫ్రికా ఆటగాడు మార్‌క్రమ్ (110) శతకంతో చెలరేగగా, మాథ్యూ బ్రీట్జ్‌కే (68), డెవాల్డ్ బ్రెవిస్ (54) రాణించడంతో మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే ... స్థానంలో కాకుండా ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు రావడంపై స్పందిస్తూ.. భాగస్వామ్యం కుదిరిన సమయంలో అదే వేగాన్ని కొనసాగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించాడు.


# 4వ స్థానానికి ఎగబాకిన కోహ్లి



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లి సత్తా చాటాడు. ఐసీసీ బుధవారం ప్రకటించిన వన్డే బ్యాటర్ల జాబితాలో కోహ్లి 5వ స్థానం నుంచి 4వ స్థానానికి ఎగబాకాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో కేవలం 120 బంతుల్లో 135 పరుగులతో రాణించడంతో అతని ర్యాంక్ మెరుగైంది. తాజా ర్యాంకింగ్స్‌లో కోహ్లి 751రేటింగ్ పాయింట్లతో 4వ స్థానంలో నిలిచాడు. దీంతో 15నెలల తర్వాత విరాట్ కోహ్లి తొలిసారి కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో నిలిచాడు. 2024లో కోహ్లి తొలిసారి 4వ స్థానంలో నిలువగా.. మళ్లీ ఇన్నాళ్లకు ఐసిసి ర్యాంకింగ్స్‌లో మళ్లీ అదే ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలో టీమిండియా యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 4వ స్థానం నుంచి 5వ స్థానానికి పడిపోయాడు. దక్షిణాఫ్రికాపై అర్ధశతకంతో మెరిసిన రోహిత్ శర్మ ఖాతాలోనూ 32పాయింట్లు జమ అయ్యాయి. ఐసీసీ తాజా వన్డే ర్యాంకింగ్‌లో పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ అజామ్ టాప్ ర్యాంక్‌లోనే ఉన్నాడు. డారీ మిఛెల్( న్యూజిలాండ్) , ఇబ్రహీం జద్రాన్(ఆఫ్ఘనిస్తాన్) 764రేటింగ్ పాయింట్లతో 2, 3 స్థానాల్లో నిలువగా.. గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమైన గిల్.. 5వ స్థానానికే పరిమితమయ్యాడు. బౌలర్ల జాబితాలో కుల్దీప్ యాదవ్ ఒక్కడే టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. కుల్దీప్ ఐసిసి ప్రకటించిన తాజా బౌలర్ల ర్యాంకింగ్స్‌లో 6వ స్థానంలో నిలిచాడు. ఇక టెస్ట్ బౌలర్ల జాబితాలో దక్షిణాఫ్రికా పేసర్ యాన్సెన్ తొలిసారి కెరీర్ బెస్ట్ 5వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత్‌పై అతడు రెండు టెస్టుల్లో ఏకంగా 12 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా జట్టు 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

# విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించారు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో కోహ్లీ అద్భుత ఫామ్ ప్రదర్శిస్తున్న నేపథ్యంలో విరాట్ కోహ్లీ ఉండగా మనకు సూపర్‌మ్యాన్‌తో పనేముంది అంటూ గవాస్కర్ ఆకాశానికెత్తేశారు.రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో కోహ్లీ తన కెరీర్‌లో 53వ వన్డే సెంచరీని నమోదు చేశాడు.ఈ సిరీస్‌లో అతనికి ఇది వరుసగా రెండో శతకం కావడం విశేషం. రాంచీలో జరిగిన తొలి వన్డేలో కూడా కోహ్లీ 135 పరుగులతో రాణించాడు. రెండో వన్డేలో 90 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్న కోహ్లీ, మొత్తం 93 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 102 పరుగులు చేశాడు.ఈ ఇన్నింగ్స్‌తో కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో తన సెంచరీల సంఖ్యను 84కి పెంచుకున్నాడు. దీంతో, 100 శతకాలతో అగ్రస్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ రికార్డుకు మరింత చేరువయ్యాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు.కోహ్లీ ఆటతీరుపై గవాస్కర్ మాట్లాడుతూ ఏ ఫార్మాట్‌లోనైనా సింగిల్స్ బ్యాటింగ్‌కు జీవనాడి లాంటివి. కోహ్లీ కేవలం తన పరుగులే కాకుండా, భాగస్వామికి కూడా అదనపు పరుగులు అందించడానికి చూస్తాడు. అతని 53వ సెంచరీ అద్భుతం అని కొనియాడారు.



# భారత్‌కు షాక్.. రెండో వన్డేలో సౌతాఫ్రికా విక్టరీ



భారత జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఫస్ట్ మ్యాచ్ లో గెలిచిన భారత్ ను రెండో వన్డేలో చిత్తు చేసి సఫారీలు గ్రాండ్ విక్టరీ అందుకున్నారు. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ పై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది సౌతాఫ్రికా. బ్యాటర్లందరూ సమిష్టిగా రాణించిన తరుణంలో 359 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా చేధించింది దక్షిణాఫ్రికా. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి, 358 పరుగులు సాధించింది. విరాట్ కోహ్లీ, రుతరాజ్ సెంచరీ చేయడంతో భారీ స్కోర్ సాధించింది భారత్. అయితే, ఈ లక్ష్యాన్ని 49.2 ఓవర్లలో కేవలం 6 వికెట్లు నష్టపోయి సఫారీ జట్టు చేధించింది. ఇక ఈ విజయంతో 3 వన్డేల సిరీస్ ను 1-1 తేడాతో సమం చేసింది సౌతాఫ్రికా. కాగా, ఈ రెండు జట్ల మధ్య డిసెంబర్ 6వ తేదీన మూడో వన్డే ఉండనుంది. ఇందులో గెలిచిన జట్టు సిరీస్ గెలుచుకోనుంది. ఇది ఇలా ఉండగా దక్షిణాఫ్రికా బ్యాటర్లలో ఐడెన్ మార్క్రామ్ సెంచరీ నమోదు చేశాడు. 98 బంతుల్లో 110 పరుగులు సాధించాడు. బవుమా 46 పరుగులు, మాథ్యూ బ్రీట్జ్కే 68, బ్రేవిస్ 54 పరుగులు సాధించారు. చివరలో కార్బిన్ బాష్ 29 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

# దక్షిణాఫ్రికాతో టీ20లు..

భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఈ నెల 9వ తేదీ నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. 3 వన్డేల సిరీస్ పూర్తికాగానే, 5 టీ20ల సిరీస్ షురూ కానుంది.అయితే ఈ టోర్నమెంట్ నేపథ్యంలో తాజాగా భారత జట్టును ప్రకటించింది బీసీసీఐ. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ టోర్నమెంట్ ఆడనుంది భారత జట్టు. మెడలో నొప్పి గాయం కారణంగా భారత జట్టుకు దూరమైన గిల్, తుది జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అతని ఫిట్నెస్ క్లియర్ అయితేనే ఈ సిరీస్ ఆడతాడు. లేకపోతే, జట్టుకు దూరం కావాల్సిందే. అందుకే అతని పేరు నామమాత్రంగా లిస్టులో చేర్చారు. రెండు రోజుల్లో గిల్ హెల్త్ అప్డేట్ రానుంది. ఇక అటు వికెట్ కీపర్లు జితేష్ శర్మ, సంజు శాంసన్ టీ20 సిరీస్ కు సిద్ధమయ్యారు. బుమ్రా మళ్లీ టి20 సిరీస్ లోకి రీ-ఎంట్రీ ఇచ్చాడు. ఆసియా కప్ లో గాయం కారణంగా జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా కూడా దక్షిణాఫ్రికాతో జరిగే టీ20లు ఆడుతున్నాడు. ఈ మేరకు అతని పేరు కూడా స్క్వాడ్ లో చేర్చింది బీసీసీఐ. ఎంపిక చేసిన భారత జట్టు ఇదే: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (డౌట్) , అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సుందర్ ఉన్నారు.



# మైక్రోవేవ్ ఓవెన్‌లో ఫుడ్ వేడి చేస్తున్నారా?



మైక్రోవేవ్ ఓవెన్ ఇప్పుడు ప్రతి ఇంటా ఉండే అనివార్య గాడ్జెట్ అయిపోయింది. 2-3 నిమిషాల్లో ఆహారం వేడెక్కించేయడం, రీహీట్ చేయడం చాలా సులువు. కానీ అన్నీ ఆహార పదార్థాలూ మైక్రోవేవ్ ఫ్రెండ్లీ కావు. మైక్రోవేవ్ ఓవెన్ ఇప్పుడు ప్రతి ఇంటా ఉండే అనివార్య గాడ్జెట్ అయిపోయింది. 2-3 నిమిషాల్లో ఆహారం వేడెక్కించేయడం, రీహీట్ చేయడం చాలా సులువు. కానీ అన్నీ ఆహార పదార్థాలూ మైక్రోవేవ్ ఫ్రెండ్లీ కావు. కొన్ని ఆహారాలు వేడి చేస్తే పోషకాలు నాశనం అవుతాయి, కొన్ని విషపూరితం అవుతాయి, మరి కొన్ని పేలి మైక్రోవేవ్‌నే డ్యామేజ్ చేస్తాయి. మైక్రోవేవ్ ఓవెన్ టైమ్ సేవ్ చేస్తుంది కానీ, కొన్ని రకాల ఆహారాన్ని విషపూరితం చేసి ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఎట్టిపరిస్థితుల్లో మైక్రోవేవ్? పచ్చి గుడ్లు (షెల్‌తో) ఓవెన్?లో పెట్టకూడదు. వేడికి వీటిలో ఒత్తిడి పేరుకుపోయి పేలిపోతాయి, డోర్ తెరిచినప్పుడు ముఖానికి తగులుతుంది. పెంకు తీసిన ఉడకబెట్టిన గుడ్లు కూడా కొన్నిసార్లు పేలుతాయి, ముందు చిన్నగా కోసి వేడి చేయండి. తల్లి పాలను మైక్రోవేవ్‌లో పెట్టకూడదు. వీటిలోని విలువైన యాంటీబాడీలు, విటమిన్స్ నాశనం అవుతాయి. గోరువెచ్చని నీళ్లలో బాటిల్ పెట్టి వేడి చేయాలి. అల్యూమినియం ఫాయిల్, ఏదైనా మెటల్ పాత్రలను మైక్రోవేవ్‌లో పెడితే స్పార్క్స్ వచ్చి అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. బిపిఎ ఉన్న ప్లాస్టిక్ కంటైనర్లు వేడితో హానికర కెమికల్స్ ఆహారంలోకి కలుస్తాయి. బంగారు,వెండి డిజైన్ ఉన్న చైనా ప్లేట్లలో మెటల్ పూత వల్ల స్పార్క్స్ వస్తాయి, అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఎర్ర మిర్చి, మిరియాల పొడి (ఎక్కువ మొత్తంలో) పెడితే ఆవిరై కళ్లు, ముక్కు మండుతాయి. ద్రాక్ష, బ్లూబెర్రీస్ లాంటి చిన్న పండ్లు పెట్టడం వల్ల ప్లాస్మా ఏర్పడి ఫైర్ బాల్స్ వచ్చే ఛాన్స్ ఉంది. బ్రోకోలి వేడి చేయడం వల్ల యాంటీఆక్సిడెంట్స్ నాశనం అవుతాయి. ఉడికించి తినడం మంచిది.కరివేపాకు, జీలకర్ర పోపు ఉన్న కూరలు పెడితే నూనె చిటపటలాడి ఓవెన్ గోడలు మురికిగా అవుతాయి. పెద్ద ముక్కలుగా కోసిన ఫ్రోజెన్ మాంసం పెట్టడం వల్ల బయట వేడిగా, లోపల గడ్డకట్టి బ్యాక్టీరియా పెరుగుతుంది. స్టైరోఫోమ్ కప్పులు, ప్లేట్లు పెడితే లోపలి రసాయన పొర కరిగి క్యాన్సర్ కారక కెమికల్స్ ఆహారంలో కలుస్తాయి.

# గంటకి ఓసారి 5 నిమిషాలు నడిస్తే.. అనారోగ్యం ఇక ఖతం

ఉదయం లేచి 45 నిమిషాల నుండి గంట పాటు వేగంగా నడవడం ఉత్తమ మార్గం. కానీ నేటి బిజీ జీవనశైలిలో, ఎవరూ దీని కోసం ఒక గంట సమయం కేటాయించలేరు. కాబట్టి మనం నడవడం మానేస్తాము. అప్పుడు మనం రోజంతా ఒకే చోట కూర్చుని ఆఫీసులో పని చేస్తాము. ఈ విషయాలు శారీరక ఆరోగ్యాన్ని చాలా చాలా చెడుగా ప్రభావితం చేస్తాయి. ప్రతి గంటకు 5 నిమిషాలు ఎందుకు నడవాలి? మనం రోజంతా ఒకే చోట కూర్చుని పని చేస్తాము. అలా జరిగినప్పుడు, కాళ్ళ కండరాలు బిగుతుగా మారుతాయి. వాటికి వశ్యత ఉండదు. ఇది ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ ఐదు నిమిషాల నడక మీకు సరళంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉద్యోగాల మధ్య గంటకు ఒకసారి ఐదు నిమిషాల నడకకు సమయం లేదని చెప్పే వారు ఎవరూ లేరు. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: మీరు గంటల తరబడి లేదా రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ నడుము దిగువ భాగంలో, ముఖ్యంగా మీ మోకాళ్ల క్రింద రక్తం పేరుకుపోతుంది, దీని వలన మీ రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ప్రతి గంటకు 5 నిమిషాలు లేచి నడవడం వల్ల మీ నడుము దిగువ భాగంలో రక్త ప్రవాహం పెరుగుతుంది , ఇది మీ గుండెకు తీసుకెళ్లే ఆక్సిజన్ మొత్తాన్ని పెంచుతుంది. శరీరానికి శక్తి అందుతుంది: ఒకే చోట ఎక్కువసేపు కూర్చునే వ్యక్తులు కొంచెం బద్ధకంగా ఉంటారు. వారు శారీరకంగా అలసిపోతారు. ఏదో ఒక సమయంలో, వారు తమ పనిపై దృష్టి పెట్టలేరు. పరధ్యానంలో మరియు నీరసంగా ఉంటారు. దీనికి ప్రధాన కారణం శరీర శక్తి తగ్గుతుంది. కానీ మధ్యలో ఐదు నిమిషాలు లేచి నడవడం ద్వారా, మీ మనస్సు కూడా ఉల్లాసంగా ఉంటుంది. శారీరక కదలిక, శక్తి స్థాయిలు ఉత్తేజితమవుతాయి. మీరు తక్షణ శక్తిని పొందుతారు. నడక



ఇన్సులిన్ నిరోధకతను సరిచేస్తుంది: మధుమేహ వ్యాధిగ్రస్తులకు, కాళ్ళ కండరాల కదలిక ఇన్సులిన్ స్రావాన్ని, దాని వ్యయాన్ని నియంత్రిస్తుంది. మీరు రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మీ బరువు కూడా పెరుగుతుంది. ఇటీవల, వైద్యులు అటువంటి సమస్యలను కొంతవరకు నియంత్రించడానికి తిన్న తర్వాత పది నిమిషాలు నడవాలని మీకు సలహా ఇస్తున్నారు. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మాత్రమే కాకుండా ప్రీ-డయాబెటిక్స్‌కు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీ బొద్దు కుంగిపోకుండా ఉండటానికి ఐదు నిమిషాల నడక: ముఖ్యంగా పొత్తి కడుపులో ఊబకాయం, మద్యం సేవించేవారిలో, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారిలో, రోజంతా ఒకే చోట పనిచేసేవారిలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం జీవక్రియ చాలా నెమ్మదిగా ఉంటుంది మీరు జీవక్రియను ప్రేరేపించాలనుకుంటే, కేలరీలను బర్న్ చేయాలనుకుంటే, శారీరక శ్రమ చాలా ముఖ్యం.మీరు ఉదయం, సాయంత్రం ఎంత నడిచినా, ప్రతి గంట తర్వాత లేదా భోజనం తర్వాత ఒక చిన్న నడక తీసుకోవడం వల్ల మీ శరీరంలో పెద్ద తేడా ఉంటుంది. మీరు తిన్న తర్వాత మీ సీటులో కూర్చుంటే, అది బొద్దు నొప్పికి కారణమవుతుంది. మీరు దానిని నివారించాలనుకుంటే, మీరు అప్పుడప్పుడు లేచి ఐదు నిమిషాలు చిన్న నడకకు వెళ్ళవచ్చు.

# సర్వరోగ నివారిణి డ్రాగన్ ఫ్రూట్!

డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయి. పోతే, డ్రాగన్ ఫ్రూట్ డయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, ఖనిజాలు సమృద్ధిగా నిండి ఉంటాయి. రోజుకో పండు తినటం వల్ల రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు.

ఎముకలు, దంతాల నిర్మాణానికి సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా వుంటుంది. కనుక ఇది బరువు తగ్గడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల ఉచిత ఆర్గానిక్ ఫైబర్ లభిస్తుంది. ఇది బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇకపోతే, డ్రాగన్ ఫ్రూట్ డయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగులకు మంచి ఎంపిక. డ్రాగ న్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్క లంగా ఉంటాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో వయస్సు మీద పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. అలాగే డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండేయాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి.



డ్రాగన్ ఫ్రూట్ లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు – డైటరీ ఫైబర్ అధికంగా వున్న డ్రాగన్ ఫ్రూట్ మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండి రక్తహీనతను తగ్గిస్తుంది. విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. డ్రాగన్ ఫ్రూట్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని భాస్వరం, మెగ్నీషియం దృఢమైన

# నల్లగా ఉన్న ఈ ఆహారాలు.. ఆరోగ్యానికి దివ్యఔషధాలు..

చాలా మంది ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి పండ్లు, కూరగాయలను తీసుకుంటారు. అయితే.. తీసుకునే ఆహారం సరైన క్రమంలో తీసుకోవడం చాలా మంచిది. ఆరోగ్యంగా ఉండటానికి బ్లాక్ ఫుడ్స్ కూడా ఎంతగానో సహాయపడతాయి. అయితే ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని బ్లాక్ ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే ఇవి కూడా ట్రై చెయ్యండి. నల్ల అత్తిపండ్లు: అంజీర్ తీపిగా ఉంటుంది. కానీ అందులో చక్కెర పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ప్రొటీన్, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉండే నల్ల అత్తి పండ్లను తినాలని వైద్యులు కూడా సూచిస్తారు. మీరు ప్రతిరోజూ రెండు నల్ల అత్తి పండ్లను రాత్రి నానబెట్టి, ఉదయం పరగడుపున తింటే చాలా మంచిది. నల్ల వెల్లుల్లి: బ్లాక్ వెల్లుల్లి రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీంతోపాటు ఈ వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది అనేక ఇతర వ్యాధుల నుండి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మినుములు: ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి మినుములు తీసుకోవడం మంచిది. వీటిలో కార్బోహైడ్రేట్లు, విటమిన్ దీ6, పొటాషియం, కాల్షియం ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. మినుములు తినడం వల్ల గుండెతో పాటు నాడీ వ్యవస్థకు కూడా మేలు కలుగుతుంది. నల్ల ఎండుద్రాక్ష: ఎండుద్రాక్షల్లో ప్రోటీన్, పిండి పదార్థాలు, ఫైబర్, చక్కెర, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ మరియు విటమిన్ సి వంటి అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ద్రాక్షలు గుండె, బిపి, ఎముకలు, ఉదరం, జుట్టు, చర్మానికి, రక్తహీనతకు కూడా ఇది మేలు చేస్తుంది. బ్లాక్ రైస్: చాలా మంది వైట్ రైస్ తింటారు. కానీ మీరు ఎప్పుడైనా బ్లాక్ రైస్ గురించి విన్నారా.. వీటిలో పీచు, ప్రొటీన్‌తో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బ్లాక్ రైస్ ఒత్తిడిని తగ్గిస్తుంది. బ్లాక్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం చాలా మంచిది.



# శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండాలా?

శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దానిమ్మ రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం అవుతాయట. ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగితే మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, అవి కూడా పరిష్కరించబడతాయి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే దానిమ్మ జ్యూస్ తాగడం మంచిది. ఎందుకంటే దానిమ్మ రసం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్ ఆరోగ్యానికి మంచిది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్ తాగకుండా ఉండాలి. బీపీ, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు దానిమ్మ జ్యూస్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# పాలు తాగినప్పుడు ఇలాంటి ఆహారాలు తినకూడదు

పాలు పోషకమైనవి, కానీ కొన్ని ఆహారాలతో కలిపి తీసుకోవడం జీర్ణక్రియను దెబ్బతీసి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పుల్లని పండ్లు, చేపలు, ఉప్పు, ఊరగాయలు, ఉల్లిపాయలు వంటివి పాలతో కలిపి తీసుకోకూడదు. ఈ కలయికలు కడుపు ఉబ్బరం, అజీర్ణం, చర్మ సమస్యలు వంటి ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. సరైన ఆహార కలయికలతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. పాలు మన రోజువారీ ఆహారంలో అత్యంత పోషకమైన భాగాలలో ఒకటిగా చెబుతారు. పాలు శరీరానికి కావాల్సిన బలాన్ని అందిస్తాయి. శరీర పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయపడతాయి. కానీ పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి అస్సలు తీసుకోకూడదు. చాలా మందికి పాలు అన్ని రకాల ఆహారాలతో తీసుకోకూడదని తెలియదు. అలాంటప్పుడు పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి తీసుకోవటం వల్ల లాభాలకంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. పాలతో కలిపి ఎప్పుడూ తినకూడని ఆహారాలు కొన్ని ఉన్నాయి. ఈ కాంబినేషన్ శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. పాలు నారింజ, నిమ్మ, జామ, ఇతర పుల్లని పండ్లు పాలతో కలిపి ఎప్పుడూ తీసుకోకూడదు. ఈ కాంబినేషన్ తీసుకుంటే అవి కడుపులో పాలు గడ్డకట్టేలా చేస్తాయి. దీని వలన అజీర్ణం, కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలను కలిగిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం పాలు, చేపలను కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. చర్మంపై మచ్చలు, అలర్జీలు లేదా దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. పాలు, ఉప్పు కలిగిన ఆహారాల కలయిక జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. శరీర జీవక్రియ ప్రక్రియను బలహీనపరుస్తుంది. ఇది భారంగా, అసౌకర్యంగా ఉంటుంది. పాలతో ఊరగాయ తినడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఎందుకంటే పులియబెట్టడం, మసాలా దినుసులు పాలు చల్లదనాన్ని దెబ్బతీస్తాయి. పాలతో ఉల్లిపాయలను తీసుకోవడం హానికరం అని చెబుతారు. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని, విషాలను పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థలో అసమతుల్యతకు దారితీస్తుంది. పాలు, ముల్లంగిని కలిపి తీసుకోవడం వల్ల చర్మ అలర్జీలు, దురద లేదా పుండ్లు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే వాటి వ్యతిరేక లక్షణాలు శరీర సమతుల్యతను దెబ్బతీస్తాయి.



# తమిళంలో డెబ్యూ హీరో సంచలనం



మేఘనతో ఓ సినిమా.. అలాగే 'నింజా' పేరుతో మరో చిత్రం.. ప్రాథన అనే మరో అమ్మాయికి జోడీగా మరో సినిమా ఓకే చేశాడు. తొలి సినిమా విడుదల కాకముందే అతడికి ఎంత క్రేజ్ వచ్చిందంటే.. ఇటీవల కీర్తి సురేష్ తన కొత్త చిత్రం 'రివాల్వర్ రీటా' రిలీజ్ సందర్భంగా అతడితో ఒక ప్రమోషనల్ వీడియో కూడా చేసింది. కేవలం యూట్యూబ్ ఛానెల్‌తో ఇంత పేరు సంపాదించి.. వరుసగా సినిమా ఛాన్సులు అందుకోవడం, ఒక్క సినిమా కూడా రిలీజ్ కాకముందే చిన్న స్థాయి స్టార్ అయిపోవడం అరుదైన విషయం.

ఒక పెద్ద సినీ కుటుంబానికి చెందిన కొత్త కుర్రాడు ఇండస్ట్రీలోకి అడుగు పెడుతుంటే.. డెబ్యూ మూవీ చేస్తుండగానే వేరే చిత్రాలు ఒకట్రెండు ఓకే అయితే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. కొందరు హీరోయిన్లకు కూడా తొలి సినిమా రిలీజ్ కాకముందే.. ఆ సినిమా ప్రోమోలతో వచ్చిన గుర్తింపు వల్ల అవకాశాలు రావడం కొందరి విషయంలో జరిగింది.కానీ ఎలాంటి ఫిలిం బ్యాగ్రౌండ్ లేని కుర్రాడు నటిస్తున్న తొలి చిత్రం విడుదల కాకముందే మూణ్నాలుగు సినిమాల్లో ఛాన్సులు రావడం.. వాటికి సంబంధించి అగ్రిమెంట్లు జరిగిపోవడం అంటే సంచలనంగానే భావించాలి. తమిళంలో భారత్ అనే కుర్రాడు ఇప్పుడు ఇలాగే హాట్ టాపిక్‌గా మారాడు. అతను అప్పుడే ఐదు సినిమాల దాకా కమిటైపోయాడట. ఇదిప్పుడు కోలీవుడ్లో హాట్ టాపిక్‌గా మారింది. యూట్యూబ్‌లో 'ఫైనల్లీ' అనే ఛానెల్ ద్వారా మంచి పాపులారిటీ సంపాదించాడు భారత్. ఈ పాపులారిటీతోనే అతను 'మిస్టర్ భారత్' అనే సినిమాలో అవకాశం అందుకున్నాడు. తన పేరుతోనే ఈ సినిమా టైటిల్ పెట్టేయడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి కావస్తోంది. ఇంతలోనే అతడికి ఇంకో మూణ్నాలుగు సినిమాల్లో అవకాశం దక్కింది. 'కుటుంబస్థాన్' మూవీతో తమిళంలో హిట్టు కొట్టిన తెలుగమ్మాయి శాన్వి

# కొత్త సినిమాతో రానున్న రిషబ్ శెట్టి



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాంతార , కాంతార చాప్టర్ 1 సినిమాలతో ఇండస్ట్రీలను షేక్ చేశాడు. మొన్న దసరా కానుకగా కాంతార చాప్టర్ 1 సినిమాతో వచ్చిన రిషబ్ శెట్టి, దాదాపు రూ. 800 కోట్ల వసూళ్లు రాబట్టాడు. కాంతార సినిమాకు ప్రీక్వెల్ గా ఈ చాప్టర్ 1 వచ్చింది. దీంతో జనాలందరూ ఎగబడి చూశారు. అయితే ఇప్పుడు రిషబ్ శెట్టి తన తర్వాతి ప్రాజెక్టుపై ఫోకస్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే టాలీవుడ్ సర్కిల్ లో ఓ న్యూస్ వైరల్ గా మారింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ లో రిషబ్ శెట్టి హీరోగా ఓ సినిమా రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇది ఓ యోధుడి కథ అని సమాచారం. చరిత్రలో మరుగున పడిపోయిన ఓ పోరాట గాథ అని టాక్ వినిపిస్తోంది. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఆనంద్ మఠ్ అనే పుస్తకం నుంచి స్ఫూర్తిగా తీసుకొని ఈ కథను దర్శకుడు అశ్విన్ గంగరాజు రూపొందించినట్లు తెలుస్తోంది. 2026 వేసవిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తారని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రానుందట.

# భాగ్యశ్రీని అలా అనడం కరెక్టేనా?

సాధారణంగా సినిమాల ఫలితాల విషయంలో హీరోయిన్ల వాటా తక్కువ అన్నది వాస్తవం. మన సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు ప్రాధాన్యం తక్కువగానే ఉంటుంది. ఎక్కువగా వాళ్లు గ్లామర్ డాల్స్‌గానే కనిపిస్తుంటారు. తమ పాత్రలకు ప్రాధాన్యం ఉన్నపుడు వాటికి తమ నటనతో న్యాయం చేయడం.. అలాగే పాటల్లో అందచందాలతో సినిమాకు ఆకర్షణ తీసుకురావడం.. ప్రమోషన్ పరంగా వీలైనంత సాయం చేయడం.. ఇలా ఉంటుంది హీరోయిన్ల వ్యవహారం. సినిమాలు సక్సెస్ కావడంలో హీరోయిన్లకు వారి పరిధిని అనుసరించి క్రెడిట్ ఇవ్వాలి కానీ.. ఫెయిల్యూర్ క్రెడిట్ వారి ఖాతాలో వేయడం మాత్రం అన్యాయమనే చెప్పాలి. హీరోయిన్ల వల్ల సినిమాలు చెడిపోయే సందర్భాలు అరుదుగా ఉంటాయి. కానీ ఒక హీరోయిన్ నటించిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అయితే.. తన మీద ఐరెన్ లెగ్ ముద్ర వేసేయడం సోషల్ మీడియాలో కామన్ ప్రాక్టీస్ అయిపోయింది. గతంలో శ్రుతి హాసన్ కెరీర్ ఆరంభంలో నటించిన చిత్రాలు కొన్ని ఫెయిలయ్యాయని ఆమెను ఐరెన్ లెగ్ అనేశారు. కానీ తర్వాత ఆమె వరుస సక్సెస్‌లతో ఎలా దూసుకెళ్లిందో, ఎంత పెద్ద హీరోయిన్ అయిందో తెలిసిందే. వర్తమానంలో భాగ్యశ్రీ బోర్సే



మీద కొందరు నెగెటివ్ ముద్ర వేయాలని చూస్తున్నారు. వరుసగా నాలుగు ఫ్లాపులిచ్చింది అంటూ ఆమెను ట్రోల్ చేస్తున్నారు. గత ఏడాది తెలుగులో తన తొలి చిత్రం 'మిస్టర్ బచ్చన్' పెద్ద డిజాస్టర్ అయింది. కానీ విడుదలకు ముందే ప్రోమోల్లో అందచందాలతో కుర్రాళ్ల దృష్టిని బాగా ఆకర్షించింది భాగ్యశ్రీ. ఆమె పేరు ఇండస్ట్రీలో మార్మోగడంతో అవకాశాలు వరుస కట్టాయి. కింగ్డమ్, కాంత, ఆంధ్ర కింగ్ తాలూకా, లెనిన్.. ఇలా వరుసగా బోలెడు ఛాన్సులు వచ్చాయి. కానీ వీటిలో ఇంకో మూడు సినిమాలు రిలీజయ్యాయి. అవేవీ ఆశాజనకమైన ఫలితాలు అందుకోలేదు.

# అలా చేస్తున్నపుడు నా రోమాలు నిక్కబొడుచుకున్నాయ్

కొన్ని విష

సమంతల వైవాహిక జీవితం బాగుండాలని కొందరు కోరుకుంటుండగా..మరికొందరు మాత్రం ఈ పెళ్లి మాత్రం ఎంతకాలం నిలుస్తుందిలే అని నిట్టూరుస్తున్నారు. కాగా.. వీరిద్దరి వివాహం ఈశా ఫౌండేషన్లో ఉన్న లింగభైరవి ఆలయంలో జరిగిన సంగతి తెలిసిందే. పెళ్లి ఫొటోల్లో సమంత పక్కనే ఆమెను హత్తుకుని, ముద్దు చేసిన స్నేహితురాలు, ఫ్యాషన్ డిజైనర శిల్పారెడ్డి పెళ్లికి సంబంధించిన



యాలను తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. సమంత – రాజ్ విజాతి ధృవాల్లాంటి వారని, సమంత యాక్టివ్ గా ఉంటే.. రాజ్ ది చాలా సైలెంట్ గా ఉండే మనస్తత్వమని పేర్కొన్నారు. ఇలాంటి పెళ్లిని తాను ఇంతవరకూ జీవితంలో చూడలేదన్నారు. ఇరుకుటుంబాల నుంచి .. వారి గురించిన పూర్తిగా తెలిసిన 10 మంది కుటుంబ సభ్యులు వచ్చారని, సినీ ఇండస్ట్రీ నుంచి నందినిరెడ్డి వచ్చారని చెప్పారు. ఎంతో నిరాడంబరంగా జరిగిన పెళ్లిలో.. అగ్నిదేవుడి ముందు వధువు వేలికి, వరుడి వేలికి సూత్రాన్ని ధరించే విధానాన్ని చూసి తన రోమాలు నిక్కబొడుచుకున్నాయని, వారిమధ్య ఏదో శక్తి వచ్చినట్లుగా అనిపించిందన్నారు శిల్పారెడ్డి. ఇక ఫేమస్ సింగర్ శోభరాజు రాజ్ కు బంధువు అన్న విషయం తనకు రీసంట్ గా తెలిసిందన్నారు. సమంత ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిందని, ఆమెతో తనకున్న అనుబంధం గురించి మాటల్లో చెప్పలేనిదన్నారు. ఇద్దరం ఒకరిపై ఒకరం సెటైర్స్ వేసుకుంటాం అని, సరదాగా ఏడిపించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.

# ఓ..! సుకుమారి

తిరువీర్, ఐశ్వర్యా రాజేష్ జంటగా నటించబోతున్న సినిమా 'ఓ..! సుకుమారి'. గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా భరత్ దర్శన్ డైరెక్టర్‌గా పరిచయం కాబోతున్నాడు. కాగా తాజాగా ఆకట్టుకునే పోస్టర్‌ను మేకర్స్ ఆవిష్కరించారు. నీలిరంగు హృదయ చిహ్నాన్ని ఒక అద్భుతమైన నారింజ రంగు మెరుపుతో డివైడ్ చేశారు. గ్రామ ప్రజలు పరిగెడుతూ కనిపంచడం కథలోని ఊహించని మలుపులను సూచిస్తుంది.



ఇక ఈ సినిమాను తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. 'రజ ాకార', 'పొలిమేర' చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసిన సిహెచ్ కుషేందర్ ఈ చిత్రానికి కెమెరామెన కాగా ఎంఎం కీరవాణి శిష్యుడు భరత్ మంచిరాజు సంగీతం సమకూరుస్తున్నారు. పాపులర్ లిరిక్ రైటర్ పూర్ణచారి ఈ చిత్రంలోని అన్ని పాటలకు సాహిత్యం అందించబోతున్నారు.

# బాలయ్యకు కోపం ఎక్కువే...? సంయుక్త మీనన్ షాకింగ్ కామెంట్స్

నందమూరి బాలయ్య హీరోగా చేసిన లేటెస్ట్ మూవీ అఖండ 2. ఈ సినిమా డిసెంబర్ 5వ తేదీన విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ లో పాల్గొంటోంది.అయితే ఈ నేపథ్యంలో ఓ హిందీ ఇంటర్వ్యూలో సంయుక్త మీనన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. నందమూరి బాలయ్య క్యారెక్టర్ పై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలామంది నందమూరి బాలయ్యకు కోపం ఎక్కువ అంటూ ప్రచారం చేస్తారు. సోషల్ మీడియాలో కూడా వాటికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతూ ఉంటాయి.. కానీ అందులో ఏ మాత్రం నిజం లేదని సంయుక్త మీనన్ తేల్చి చెప్పారు. బాలకృష్ణకు అసలు కోపమే రాదని క్లారిటీ ఇచ్చారు సంయుక్త మీనన్. ఆయన చాలా మంచి వ్యక్తి అంటూ కొనియాడారు. అఖండ 2 కథలో కీలక మలుపు తిప్పే పాత్ర తనకు వచ్చినట్లు సంయుక్త మీనన్ స్పష్టం చేశారు. ఈ సినిమా అంచనాలకు మించి ఉండబోతుందని, థియేటర్ లో బాక్సులు బద్దలు కావడం గ్యారెంటీ అన్నారు. సినిమా చూసిన ప్రతి



ఒక్కరికి గూస్ బంప్స్ రావడం పక్కా అంటూ వ్యాఖ్యానించారు. దర్శకుడు బోయపాటి శ్రీను గ్రేట్ విజన్ తో ఈ సినిమా చేసినట్లు తెలిపారు. కాగా అఖండ 2 సినిమాలో నందమూరి బాలయ్య హీరోగా చేయగా సంయుక్త మీనన్ హీరోయిన్ గా మెరిశారు. ఈ సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహించారు. డిసెంబర్ 4వ తేదీనే ఈ సినిమా ప్రీమియర్స్ కూడా పడనున్నాయి.

# కల నిజమైన వేళ..

చిరంజీవి నటిస్తున్న నూతన చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో చిరుతో వెంకటేష్ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఇరువురి ఫ్యాన్స్‌కి బిగ్గెస్ట్ ట్రీట్ కానుంది. తాజాగా వెంకటేష్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలియజేస్తూ.. సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టు పెట్టారు. 'మన శంకర వర ప్రసాద్ గారు సినిమా కోసం నా భాగం ఈరోజుతో పూర్తయ్యింది. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం! నాకు ఎంతో ఇష్టమైన మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఎంతోకాలంగా ఎదురుచూశాను. ఆ అవకాశాన్ని ఈ ప్రత్యేకమైన సినిమాతో ఇచ్చినందుకు డైరెక్టర్ అనిల్ రావిపూడికి హృదయపూర్వక ధన్యవాదాలు. మనం అందరం కలిసి 2026 సంక్రాంతిని థియేటర్స్‌లో ఘనంగా సెలబ్రేట్ చేద్దాం' అని పేర్కొన్నారు. వెంకటేష్ పోస్ట్‌కి చిరంజీవి రిప్లై ఇస్తూ ఒక ప్రత్యేకమైన పోస్ట్ పెట్టారు. 'మై డియర్ వెంకీ, మై బ్రదర్ .. మనిద్దరం కలిసి పనిచేసిన ఈ పది రోజులు నాకు మెమరబుల్. నీతో గడిపిన ప్రతి క్షణం ఆనందంతో, ఎనర్జీతో నిండిపోయింది. ఈ చిత్రానికి నువ్వు ఇచ్చిన ప్రత్యేకమైన ప్రజెన్స్ అబ్బురపరిచింది. నీతో గడిపిన ప్రతి క్షణం ఎంతో ఆనందం కలిగించింది' అని తెలిపారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి కూడా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, 'కొన్ని కలలు మన మనసులో సంవత్సరాల పాటు దాగి ఉంటాయి. అకస్మాత్తుగా సినిమా అలాంటి కలలను నిజం చేస్తుంది. మెగాస్టార్, వెంకటేష్‌తో పక్కపక్కన నిలబడి, కలిసి నవ్వుతూ, డ్యాన్స్ చేస్తూ, వారి ప్రత్యేకమైన చార్మ్‌తో మెరిసిన ఆ క్షణం నిజంగా మాటల్లో చెప్పలేనంత ఆనందం ఇచ్చింది. నా ప్రయాణంలో ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను' అని స్పందించారు.



# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే




**ముంబై :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవు తున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యు లకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభు త్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా ? యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి

## వరద బాధితులకు ఎక్స్‌పైర్ ఫుడ్

**లాహోర్ :** పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుం ది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదు లను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవా టుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది.దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.



పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషధాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.
ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ.. బీజేపీ ఎంపీలకు ప్రధాని కీలక సూచనలు



వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలను కోరారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్




2028 సంవత్సరం నాటికి స్పేస్ లో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రం ప్రభుత్వం తెలిపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతోనే దీని నిర్మాణం చేపడుతున్నామని పార్లమెంటులో బుధవారం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేందర్ సింగ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి తొలి మాడ్యూల్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. భారతీయ అంతరిక్ష స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ తెలిపారు. దీనికి సంబంధించిన కీలమైన డిజైన్ మైల్ స్టోన్ ను ఇస్రో పూర్తిచేసిందన్నారు. దీని నిర్మాణం పూర్తయితే భారత వ్యోమగాములు అంతరిక్ష ప్రయాణం, సాంకేతిక ప్రయోగాలు, పరిశోధనలు చాలా సులభతరమైతాయని వారు పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ 1న భారతీయ అంతరిక్ష స్టేషన్ మ్మొదటి మాడ్యూల్ నిర్మాణానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీనికి రూ.20,193 కోట్ల నిధులు కేటాయించగా 2028 వరకూ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. 2035 నాటికి ఇది పూర్తిస్థాయిలో సేవలు అందించే అవకాశం ఉంది. భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు పూర్తయితే అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత స్పేస్ లో స్వంత అంతరిక్ష స్టేషన్ కలిగిన నాలుగవ దేశంగా భారత్ రికార్డు సృష్టిస్తుంది.

## కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు


కొత్తగా తయారయ్యే మొబైల్ ఫోన్లలో 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. యాప్‌ను తప్పనిసరి చేస్తూ గతంలో జారీచేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు బుధవారం భారత టెలికామ్ విభాగం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్య అని విపక్షాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగిందని, తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో పేర్కొన్నది. సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారని, తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది. యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడించారు. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఇది దాదాపు పదింతల పెరుగుదల అని కేంద్రం తెలిపింది. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని టెలికామ్ విభాగం తన ప్రకటనలో పేర్కొన్నది.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బుధవారం ఉదయం బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. అక్కడ మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలి వద్ద భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

## కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి




హర్యానాలో ఓ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌ను రికార్డు స్థాయిలో రూ.1.17 కోట్లకు వేలంలో గెలుచుకుని, ఆ తర్వాత డబ్బు చెల్లించడంలో విఫలమైన వ్యక్తిపై అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బిడ్డర్ ఆస్తులు, ఆదాయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రవాణా శాఖను ఆదేశించినట్లు మంత్రి అనిల్ విజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... నవంబర్ 26న '%ఎ=88దీ%8888' అనే నంబర్ ప్లేట్‌కు ఆన్‌లైన్‌లో వేలం జరిగింది. రూ.50,000 కనీస ధరతో ప్రారంభమైన ఈ వేలంలో రోములస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అయిన సుధీర్ కుమార్ అత్యధికంగా రూ.1.17 కోట్లకు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. అయితే, ఈ నెల 1వ తేదీతో డబ్బు చెల్లించేందుకు గడువు ముగిసినా ఆయన స్పందించలేదు. కేవలం రూ.11,000 సెక్యూరిటీ డిపాజిట్‌ను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై హర్యానా రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ తీవ్రంగా స్పందించారు. "వేలంలో పాల్గొనడం ఓ హాబీ కాదు, అదొక బాధ్యత. ఆర్థిక స్థోమత లేకుండా వేలంలో ధరలను పెంచే వారిని నిరోధించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నాం. సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణ జరిపి, అవసరమైతే ఆదాయపు పన్ను శాఖకు కూడా లేఖ రాస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు సుధీర్ కుమార్ స్పందిస్తూ.. సాంకేతిక సమస్యల వల్ల డబ్బు జమ చేయలేకపోయానని తెలిపారు. ఒక నంబర్ ప్లేట్ కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి తన కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని, వారితో చర్చిస్తున్నట్లు చెప్పారు. అధికారులు మాత్రం ఈ నంబర్ ప్లేట్‌ను మళ్లీ వేలానికి ఉంచనున్నట్లు ప్రకటించారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.